RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

*The Pride of Telugu national daily*



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ మంగళవారం 29- 9- 2026 సంపుటి : 6 సంచిక : 229 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

## కాటు చిన్నదే కావచ్చు.. ప్రమాదం చిన్నది కాదు!



- ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా.. భయానికి కాదు, అవగాహనకు సమయం
- జంతువుల కాటు, గీతలను నిర్లక్ష్యం చేయొద్దు.. సకాలంలో చికిత్సతో రేబిస్ నివారణ సాధ్యం

మిగతా 2లో

## స్వర్ణగ్రామం, స్వర్ణవార్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- ఇప్పటికే సుమారు 15వేల మందికి పదోన్నతులు
- రూ.150 కోట్ల అదనపు భారమైనా ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ అమలు
- 24గంటల్లోగా సెలవు మంజూరయ్యే విధంగా ప్రత్యేక పోర్టల్ తెచ్చాం
- మంత్రి బాల విరాంజనేయస్వామి



## దానం నాగేందర్‌పై అనర్హత వేటుతో

### ప్రధాన పార్టీల్లో గుబులు

- దానంపై అనర్హత వేటుతో ఉప ఎన్నిక ఖరారు..
- కాంగ్రెస్ టికెట్ కోసం దానంకు పోటీగా విజయారెడ్డి
- అభ్యర్థి ఎంపికపై బీజేపీ తర్జనభర్జన..
- పోటీలో ముగ్గురు నేతలు
- బలమైన అభ్యర్థి కోసం అధిష్ఠానం సర్వే



2లో

హైదరాబాద్, **అభ్యుదయం**

దానం నాగేందర్‌పై అనర్హత వేటుతో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ఖరారు కావటంతో ప్రధాన పార్టీల్లో గుబులు మొదలైంది. ప్రధాన పార్టీల తరఫున పోటీకి చాలామంది నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. దీంతో టికెట్ల కేటాయింపు అంశం ఆయా పార్టీ నాయకత్వాలకు తలనొప్పిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిగా

## సిరిసిల్ల నియోజకవర్గంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి

- రేపు లక్ష మందితో రగడు బైపాస్ వద్ద భారీ సభ
- సీఎం హోదాలో తొలిసారిగా జిల్లాకు..
- హ్యాండ్లూమ్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్
- రూ. 200వందల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు



హైదరాబాద్, **అభ్యుదయం**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. వచ్చే ఎన్నికల్లో ఈ నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అందులో భాగంగా నేత కార్మికుల సంక్షేమాన్నే ఆయన ప్రధాన అస్త్రంగా మలుచుకుంటున్నారు. ఇక్కడ నేతన్నల సంఖ్య.. ఎన్నికలను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నెల 30, బుధవారం రేవంత్‌రెడ్డి సిరిసిల్లలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి సిరిసిల్ల పట్టణానికి వస్తున్న నేపథ్యంలో.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఈ పర్యటనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. రగడు బైపాస్ వద్ద సుమారు లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. వస్త్ర ఉత్పత్తి నిలయంగా పేరొందిన జిల్లాలో నేతన్నల సంక్షేమం, మహిళల సాధికారతతో పాటు విద్య, మౌలిక వసతుల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టనున్నారు.

మిగతా 2లో

## దొంతిరి సోమిరెడ్డి భారీ మెజారిటీతో ఘన విజయం

- చక్రం తిప్పిన బీఆర్ఎస్ నేత మహేందర్‌రెడ్డి
- మరోస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు
- మహిళా డైరెక్టర్‌గా చీర లావణ్య ఎన్నిక
- సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్-కాంగ్రెస్ వర్గీయుల నడుమ తీవ్ర వాగ్వాదం
- జై కేసీఆర్ అంటూ నినదించిన రైతులు
- సోమిరెడ్డిని అభినందించిన కేటీఆర్



హయత్‌నగర్/యాదగిరిగుట్ట, **అభ్యుదయం**

: మదర్ డెయిరీ డైరెక్టర్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి దొంతిరి సోమిరెడ్డి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. మరోస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి డైరెక్టర్‌గా గెలుపొందారు. మహిళా జనరల్ స్థానాన్ని కాంగ్రెస్‌కు చెందిన చీర లావణ్య గెలుపొందారు. నార్మూల్-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ లిమిటెడ్ (నార్మూల్ మదర్ డెయిరీ) పాలకవర్గ సభ్యుల్లో ఖాళీగా ఉన్న మూడు స్థానాలకు సోమవారం ఎన్నికలు జరిగాయి. హయత్‌నగర్‌లోని ఎస్వీ కన్వెన్షన్ హాల్లో జరిగిన

- మిగతా 2లో

## భూ సంసరణలు అమలుచేయాలి

- వ్యవసాయరంగంపై కార్పొరేట్ నియంత్రణ ఎత్తేయాలి
- అఖిల భారత రైతు-కూలీ సంఘం జాతీయ నేతల డిమాండ్
- ఖమ్మంలో ఏఐకేఎంఎస్ 4వ జాతీయ మహాసభలు ప్రారంభం



ఖమ్మం, సెప్టెంబర్ 28 **అభ్యుదయం**) : భూ సంసరణలు అమలు చేయాలని, వ్యవసాయ రంగంపై కార్పొరేట్ నియంత్రణ ఎత్తివేయాలని అఖిల భారత రైతు -- కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆశీష్ మిట్టల్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తప్పుడు విధానాల వల్ల రైతాంగం, వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి

మిగతా 2లో

## భట్టి చాంబర్ ముందు రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర నిరసన

- బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగుల నిరసన
- మేం దాచుకున్న సొమ్ము ఇవ్వరా?.. రిటైర్డ్ ఉద్యోగుల నిలదీత
- ఎన్నిసార్లు సచివాలయానికొచ్చినా భట్టి కలవడం లేదని ఆక్షేపణ
- వారిని అడ్డుకున్న భద్రతా సిబ్బంది.. పరిస్థితి కొంత ఉద్రిక్తం
- బిల్లుల పత్రాలు తీసుకొని పంపించి వేసిన భద్రతా సిబ్బంది



హైదరాబాద్, **అభ్యుదయం** సచివాలయంలోని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చాంబర్ ముందు సోమవారం కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న తమ బిల్లులను క్లియర్ చేయాలంటూ ఆందోళనకు దిగారు. వీరిని అక్కడి భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. ఫలితంగా కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెండింగ్‌లో ఉన్న బిల్లుల క్లియరెన్స్ కోసం కొంతమంది కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు మధ్యాహ్నం 3.30 గంటలకు రెండో అంతస్తులోని భట్టి చాంబర్ వద్దకొచ్చారు. మధ్యలోనే వారిని భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అనుమతి లేనిదే చాంబర్ వైపు పంపించడం కుదరదని చెప్పారు. తమకు కొన్నేళ్లుగా

మిగతా 2లో




## భక్తుల సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యత

- భక్తుల భద్రతే ప్రధాన బాధ్యత
- నామ సంవత్సర దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు -
- జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్

2లో

## స్వర్ణగ్రామం, స్వర్ణవార్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

అమరావతి, భీమోదయం: రాష్ట్రంలోని స్వర్ణ గ్రామం, స్వర్ణవార్డు ఉద్యోగుల ఆచరణ సాధ్యమైన డిమాండ్లన్నిటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సిద్ధంగా ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమం, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల శాఖామంత్రి డా.డోల బాల శ్రీ వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ లక్షా 23 వేల మందిని స్వర్ణ గ్రామం, వార్డుల్లో ఉద్యోగులుగా నియామకం చేసి పెద్దఎత్తున ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుని వారి సర్వీసు రూల్స్ గురించి పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన ప్రత్యేకంగా ఒక మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించి అన్ని అంశాలను చర్చించి వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రయత్నం చేయడం జరుగుతోందన్నారు. ఇప్పటికే 14వేల మందికి పదోన్నతులు కల్పించగా మున్సిపల్ పరిపాలన శాఖ కూడా ఇప్పటికే 800 మందికిపైగా పదోన్నతులు కల్పించేందుకు చర్యలు తీసుకుందని మంత్రి వివరించారు. రికార్డు అసిస్టెంట్ కేడర్లో నియామకమైన ఈ ఉద్యోగులు అందరికీ ప్రభుత్వంపై 150 కోట్ల రూ.లు అదనపు భారం పడుతున్నా ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ వర్తింప చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అదే విధంగా సెలవులకు సంబంధించి ఏ ప్రభుత్వ శాఖలోను లేని విధంగా ప్రత్యేక పోర్టల్ తీసుకువచ్చి 24 గంటల్లోగా సెలవు మంజూరు అయ్యే విధంగా చర్యలు చేపట్టినట్టు స్పష్టం చేశారు.

## పంట నష్టాల ఎన్యుమరేషన్‌ను వేగంగా పూర్తి చేయాలి

అమరావతి,తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టానికి సంబంధించిన ఎన్యుమరేషన్ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తుఫాన్ కారణంగా పంటలకు జరిగిన నష్టంపై అందిన ప్రాథమిక నివేదికలు, ఇప్పటివరకు జరిగిన ఎన్యుమరేషన్ పురోగతిని మంత్రి సమీక్షించారు. తుఫాన్ ప్రభావంతో వివిధ జిల్లాల్లో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టాన్ని పక్కాగా గుర్తించడం అత్యంత ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. బాధిత రైతుల వివరాల నమోదులో ఎలాంటి లోపాలకు తావులేకుండా, ప్రతి రైతు పంట నష్టాన్ని సమగ్రంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఉద్యానవన పంటలకు 1,734 హెక్టార్లలో నష్టం:**

ఉద్యానవన శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 89 మండలాలు, 351 గ్రామాల్లో ఉద్యానవన పంటలు ప్రభావితమయ్యాయి. మొత్తం 1,734 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతినగా, 5,777 మంది రైతులు పంట నష్టానికి గురైనట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇప్పటివరకు 445 హెక్టార్లకు సంబంధించి 950 మంది రైతుల పంట నష్టం ఎన్యుమరేషన్‌ను పూర్తి చేశారు. ఇంకా 1,289 హెక్టార్లకు సంబంధించిన పంట నష్టం వివరాలను నమోదు చేయాల్సి ఉందని అధికారులు మంత్రికి వివరించారు.

## భక్తుల సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యత

విజయవాడ,: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై వైభవంగా నిర్వహించనున్న శ్రీ పరాభవ నామ సంవత్సర దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు -- 2026 సమగ్ర ఏర్పాట్లపై దేవస్థానంలో సోమవారం ఉదయం ఉన్నత స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వర్ల రామయ్య, విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి. ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్, డీసీపీ జి. రామకృష్ణ, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సన్నద్ధత, భక్తుల దర్శన ఏర్పాట్లు, రద్దీ నియంత్రణ, భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యంపై సమగ్రంగా సమీక్షించారు.

## కాటు చిన్నదే కావచ్చు.. ప్రమాదం చిన్నది కాదు!

సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 28 ఒక చిన్న కాటు.. చిన్న గీత.. రక్తం కూడా పెద్దగా రాలేదని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడవచ్చు. గాయం మానిపోయినప్పటికీ రేబిస్ వైరస్ శరీరంలోని నాడీ వ్యవస్థ వైపు ప్రయాణించే అవకాశం ఉంటుంది. వ్యాధి లక్షణాలు బయటపడిన తర్వాత రేబిస్ దాదాపు ఎల్లప్పుడూ ప్రాణాంతకంగా మారుతుంది. సెప్టెంబర్ 28 ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ విషయాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది.

**కుక్కలతోనే కాదు.. ఇతర జంతువులతోనూ ప్రమాదం**

రేబిస్ కేవలం కుక్కల ద్వారానే వ్యాపించదు. కుక్కలు ప్రధాన కారణమైనప్పటికీ పిల్లులు, కోతులు, నక్కలు, గబ్బిలాలు వంటి రేబిస్ సోకే అవకాశం ఉన్న క్షీరదాల కాటు లేదా గీతలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా గాయమైన చర్మం, కళ్లు, నోరు వంటి సున్నితమైన భాగాలపై అనుమానాస్పద జంతువు లాలాజలం పడినా వైద్యుల సలహా తీసుకోవాలి. గబ్బిలాల కాటు కొన్నిసార్లు చాలా చిన్నగా ఉండి కనిపించకపోవచ్చు. కాటు కనిపించలేదనే కారణంతో ప్రమాదం లేదని భావించకూడదు.

**గాయాన్ని 15 నిమిషాలు కడగడం తొలి రక్షణ**

జంతువు కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు, ప్రవహించే నీటితో కనీసం 15 నిమిషాల పాటు శుభ్రంగా కడగాలి. అనంతరం తెగిన చర్మంపై జంతువు లాలాజలం పడటం వంటి సందర్భాల్లో ప్రత్యేక వైద్య చికిత్స అవసరమవుతుంది.

# భట్టి చాంబర్ ముందు రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర నిరసన

బిల్లులు క్లియర్ కావడం లేదని, తమ గోడును డిప్యూటీ సీఎంకు చెప్పుకొనేందుకే వచ్చామని కాంట్రాక్టర్లు, రిటైర్డు ఉద్యోగులు వారికి చెప్పారు.

డిప్యూటీ సీఎంను కలిసేందుకు తాము ఎన్నోసార్లు సచివాలయానికి వచ్చామని.. ఆయన కలవడం లేదని ఆక్షేపించారు. బిల్లులు రాకపోవడంతో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ఉద్యోగి 2024 ఆగస్టు 3న చనిపోయాడని, ఇప్పటివరకు ఆ ఉద్యోగికి సంబంధించిన ఆర్థిక ప్రయోజనాల బిల్లులు క్లియర్ కాలేదని ఆయనకు సంబంధించిన వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు కట్టుకోవాలనుకున్నా, పిల్లల పెళ్లిళ్లు చేయాలన్నా సొమ్ము సమయానికి చేతికి అందడం లేదన్నారు. ఆ డబ్బంతా తాము నెలా నెలా పోగు చేసి, జీపీఎఫ్, బీమాలో దాచుకున్నదేనని, దాన్నే తమకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమను భద్రతాధికారులే భట్టి చాంబర్ వరకు తీసుకెళ్లాలంటూ కోరారు. కనీసం ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సంద?పకుమార్ సుల్తానియా చాంబర్‌కైనా తీసుకెళ్లాలని అభ్యర్థించారు. చివరికి సెక్యూరిటీ అధికారులే వారి నుంచి బిల్లులకు సంబంధించిన పత్రాలను తీసుకున్నారు. ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి చాంబర్‌లో ఇస్తామని సర్దిచెప్పడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# దానం నాగేందర్‌పై అనర్హత వేటుతో ప్రధాన పార్టీల్లో గుబులు

దానం నాగేందర్‌ను ఖరారు చేయడం లాంఛనమేనని ఒకవైపు ప్రచారం జరుగుతుంటే.. మరో వైపు టికెట్ కోసం పోటీదారులు ఒక్కొక్కరుగా తెరపైకి వస్తున్నారు. పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి రేసులోకి వచ్చారు.

గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన దానం నాగేందర్.. కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిచిన విజయారెడ్డిపైనే గెలిచారు. ఇది తన తండ్రి పీజేఆర్ సీటు అని, దాని కోసమే నాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరానని విజయారెడ్డి తన సన్నిహితుల వద్ద చెబుతున్నారు. పార్టీలో, ప్రభుత్వంలో దానం నాగేందర్‌కు ఏ పదవి ఇచ్చినా తనకు అభ్యంతరం లేదని అంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత టికె ట్ కోసం ఆయనను కలుస్తారని విజయారెడ్డి సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి కొందరు నేతలు కూడా టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. దీంతో ఎవరిని కాదంటే ఎన్నికల్లో ఎలా దెబ్బతీస్తారోనని కాంగ్రెస్ పెద్దల్లో గుబులు మొదలైంది.

**బలమైన అభ్యర్థి కోసం బీజేపీ సర్వే**

ఖైరతాబాద్‌లో ఈసారైనా గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. బలమైన అభ్యర్థిని ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయి సర్వేకు సిద్ధమైంది. ఇక్కడ గతంలో ఒకసారి గెలిచిన పార్టీ సీనియర్ నేత చింతల రాంచంద్రారెడ్డితోపాటు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జూటూరి కీర్తిరెడ్డి, సినీనటి జీవిత టికెట్ ఆశిస్తున్నారు. అయితే, క్షేత్రస్థాయిలో ఎవరికి ఎక్కువ మద్దతు ఉందనే అంశంపై పార్టీ ఢిల్లీ నాయకత్వమే నేరుగా సర్వే చేయించబోతున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఆరు బృందాలను రంగంలోకి దించబోతోందని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.'జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పలువురు సీనియర్ నాయకులు చెమటోడ్చారు. మరికొందరు మోసం చేశారు. వారి తీరుతో స్థానిక క్యాడర్ నిరాశకు గురైంది. అలాంటి పరిస్థితి ఖైరతాబాద్‌లో పునరావృతం కాకుండా చూడాలి' అని పార్టీ కేంద్ర నాయకత్వానికి రాష్ట్ర నేతలు సూచించినట్లు తెలిసింది.

## చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలి

రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏనుగుల సంచారం వల్ల పాకాల, పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మానవ-ఏనుగు ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అటవీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖలు, హనుమాన్ బృందాలు సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయి బృందాలు నిరంతరం నిఘా ఉంచి, ప్రమాదం పొంచి ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఏనుగుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.మళ్లించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల భద్రత, పంటల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు.

# సిరిసిల్ల నియోజకవర్గంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి



'నేతన్న బజార్'పై కీలక ప్రకటన!

నేతన్న ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసింది. సిరిసిల్ల సాంచాలపైన త యారు చేసే పెట్టికోట్, పాలియెస్టర్ వస్త్రాల విక్రయాలకు వీలుగా 'నేతన్న బజార్' ఏర్పాటుపై సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. దీనికి అవసరమైన మౌలిక వసతులు, ఆర్థిక సహాయం కోసం చేనేత- జౌళి శాఖ కమిషనర్‌కు ఇప్పటికే ప్రతిపాదనలు పంపగా, ఇందుకు కావాల్సిన వ్యయం, తుది మంజూ రు నిధులు ఇంకా ఖరారు కావాల్సి ఉంది. ఈ బజార్ అందుబాటులోకి వస్తే నేత కార్మికుల కుటుంబాలకు స్థిరమైన ఉపాధి లభించే అవకాశం ఉంది.

**రూ. 345.78 కోట్లతో అభివృద్ధి పనులు**

ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి రూ. 345.78 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సిరిసిల్లతో పాటు వేములవాడలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ విద్యా సముదాయంలో 5 నుంచి 12వ తరగతి వరకు సుమారు 2,600 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా 64 తరగతి గదులు, డార్మిటరీలు, డైనింగ్ బ్లాక్‌లతో దీనిని తీర్చిదిద్దనున్నారు. సిరిసిల్ల, కోనరావుపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను అందుబాటులోకి తేనున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.99.40 కోట్లతో తలపెట్టిన 26 రకాల పనులకు సీఎం శ్రీకారం చుట్టనున్నారు.ఇందులో భాగంగా మండపాలు, గోపురాలు, ప్రాకారాలు, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, సీసీరోడ్లు, షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణం చేపట్టనున్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన 'ఇందిరా మహిళా శక్తి భవన్'ను ప్రారంభించనున్నారు. సిరిసిల్ల, వేములవాడ, తంగళ్లపల్లి, వీర్నపల్లి, వేములవాడ రూరల్, రుద్రంగిలో నిర్మించబోయే ఆరు తహసీల్దార్ కార్యాలయాలు, వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేయనున్నారు. రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు, వేములవాడలో మహిళా పోలీస్ స్టేషన్‌తో పాటు వేములవాడ, సిరిసిల్లలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.


# సిరిసిల్ల నియోజకవర్గంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి

'నేతన్న బజార్'పై కీలక ప్రకటన!

నేతన్న ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసింది. సిరిసిల్ల సాంచాలపైన త యారు చేసే పెట్టికోట్, పాలియెస్టర్ వస్త్రాల విక్రయాలకు వీలుగా 'నేతన్న బజార్' ఏర్పాటుపై సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. దీనికి అవసరమైన మౌలిక వసతులు, ఆర్థిక సహాయం కోసం చేనేత- జౌళి శాఖ కమిషనర్‌కు ఇప్పటికే ప్రతిపాదనలు పంపగా, ఇందుకు కావాల్సిన వ్యయం, తుది మంజూ రు నిధులు ఇంకా ఖరారు కావాల్సి ఉంది. ఈ బజార్ అందుబాటులోకి వస్తే నేత కార్మికుల కుటుంబాలకు స్థిరమైన ఉపాధి లభించే అవకాశం ఉంది.

రూ. 345.78 కోట్లతో అభివృద్ధి పనులు

ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి రూ. 345.78 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సిరిసిల్లతో పాటు వేములవాడలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ విద్యా సముదాయంలో 5 నుంచి 12వ తరగతి వరకు సుమారు 2,600 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా 64 తరగతి గదులు, డార్మిటరీలు, డైనింగ్ బ్లాక్‌లతో దీనిని తీర్చిదిద్దనున్నారు. సిరిసిల్ల, కోనరావుపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను అందుబాటులోకి తేనున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.99.40 కోట్లతో తలపెట్టిన 26 రకాల పనులకు సీఎం శ్రీకారం చుట్టనున్నారు.

ఇందులో భాగంగా మండపాలు, గోపురాలు, ప్రాకారాలు, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, సీసీరోడ్లు, షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణం చేపట్టనున్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన 'ఇందిరా మహిళా శక్తి భవన్'ను ప్రారంభించనున్నారు. సిరిసిల్ల, వేములవాడ, తంగళ్లపల్లి, వీర్నపల్లి, వేములవాడ రూరల్, రుద్రంగిలో నిర్మించబోయే ఆరు తహసీల్దార్ కార్యాలయాలు, వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేయనున్నారు. రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు, వేములవాడలో మహిళా పోలీస్ స్టేషన్‌తో పాటు వేములవాడ, సిరిసిల్లలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.


## దొంతిరి సోమిరెడ్డి భారీ మెజారిటీతో ఘన విజయం

ఎన్నికల్లో రెండు జనరల్ స్థానాలకు పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి (కాంగ్రెస్), దొంతిరి సోమిరెడ్డి (బీఆర్ఎస్), మహిళా జనరల్ స్థానాన్ని చీర లావణ్య(కాంగ్రెస్) గెలుపొందారు. ఆలస్యంగా అధికార పక్షం మద్దతుతో బరిలోకి దిగిన గూడూరు శ్రీధర్‌రెడ్డి ఓటమి పాలయ్యారు.రెండు జనరల్ స్థానాలకు పోటీచేసిన వారిలో గూడూరు శ్రీధర్‌రెడ్డికి 106 ఓట్లు, పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డికి 163, బెల్లి లింగస్వామికి 9, శీలం వెంకట్‌నర్సింహారెడ్డికి 7, దొంతి సోమిరెడ్డికి 171 చొప్పున ఓట్లు పోలయ్యాయి. మొత్తం చెల్లిన 243 ఓట్లలో 5 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. వీరిలో దొంతి సోమిరెడ్డి, పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి గెలుపొందారు. జనరల్ మహిళా స్థానానికి పోటీ చేసిన వారిలో అండెం మంజులకు 5 ఓట్లు, కందాల అలివేలుకు 46, చీర లావణ్యకు 190 ఓట్లు పోలయ్యాయి. మొత్తం చెల్లిన 241 ఓట్లలో 7 తిరస్కరణకు గురయ్యాయి. వీరిలో చీర లావణ్య గెలుపొందారు. ఈ మేరకు సంస్థ చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, అధికారులతో కలిసి నూతన డైరెక్టర్లను అభినందించి సన్మానించారు. గతేడాది జరిగిన డైరెక్టర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 2 డైరెక్టర్ల పదవులను కైవసం చేసుకోగా, ఈసారి మరో డైరెక్టర్ స్థానాన్ని తన ఖాతాలో వేసుకున్నది.

# సీఎం ఇలాకాలో బుల్డోజర్ల విధ్వంసం..

**కొడంగల్‌లో 84 ఇళ్లు, దుకాణాలు కూల్చివేత**



సీఎం రేవంత్ రెడ్డి ఇలాకా కొడంగల్‌లో బుల్డోజర్లు విధ్వంసం సృష్టిస్తున్నాయి. రోడ్ల విస్తరణ పేరుతో ఇల్లు, దుకాణాలను కూల్చివేస్తున్నారు. ఒక్క రూపాయి పరిహారం కూడా ఇవ్వకుండా పోలీసు బందోబస్తు మధ్య బుల్డోజర్లతో ఇండ్లను కూల్చివేస్తున్నారు. పైసా పైసా కూడబెట్టుకుని నిర్మించుకున్న ఇళ్లు, దుకాణాలు కళ్లముందే కూలిపోవడంతో అనేక కుటుంబాలు నిలువ నీడ లేక రోడ్డునపడుతున్నాయి.

రోడ్డు విస్తరణ కోసం తమ ఇళ్లు, దుకాణాలు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఎలాంటి పరిహారం ఇవ్వకుండా బుల్డోజర్లతో ఇళ్లు కూల్చివేయడంపై బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.పరిహారం, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిరసనకు సిద్ధమైన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. దీంతో కూల్చివేతల ప్రాంతంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల పహారా మధ్య బుల్డోజర్లతో కూల్చివేతలు కొనసాగుతున్నాయి.

**చిన్న మండల కేంద్రంలో ఇంత పెద్ద రోడ్డెందుకు?**

చిన్న మండల కేంద్రంలో అంత పెద్ద రోడ్డు విస్తరణ ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు విస్తరణ అంత అవసరమైతే బైపాస్ రహదారి ఏర్పాటు చేస్తే సరిపోయేదని అంటున్నారు. ఉన్న రోడ్లను సరిగా అభివృద్ధి చేయలేని ప్రభుత్వం.. కొత్త రోడ్డు పేరుతో సీఎం నియోజకవర్గంలో పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన సొమ్ముతో నిర్మించుకున్న ఆశల సౌధాలు కళ్లముందే కూలిపోతుండటంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నాయి. ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా కూల్చివేతలు చేపట్టడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఆందోళనకు శ్రీకారం చుడతాం: పట్నం నరేందర్‌రెడ్డి**

పేదల ఇళ్లకు పరిహారం చెల్లించి, ప్రత్యామ్నాయంగా ప్లాట్లు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

బాధితులకు పరిహారం, ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ఆందోళనకు శ్రీకారం చుడతామని ఆయన ప్రకటించారు. దీంతో కొడంగల్ నియోజకవర్గంలో కూల్చివేతల వ్యవహారం ఉద్రిక్తతకు దారితీస్తోంది

# తైవాన్‌కు భరోసా.. చైనాకు ఆఫర్..

**ట్రంప్ సరికొత్త 'వ్యాపార' దౌత్యం**



అంతర్జాతీయ దౌత్య ముఖచిత్రంలో కనీవినీ ఎరుగని సరికొత్త మలుపు చోటుచేసుకుంది! నిప్పులు చెరుగుతూనే మరోవైపు వ్యాపార బేరసారాలకు తెరలేపడంలో దిట్ట అయిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఈసారి ఏకంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కే ఊహించని ప్రతిపాదన చేశారు. తమ బద్ధశత్రువైన డ్రాగన్‌కు కూడా అధునాతన అమెరికా ఆయుధాలను విక్రయించేందుకు సిద్ధమంటూ ట్రంప్ సంకేతాలు ఇవ్వడం అంతర్జాతీయ వర్గాలను ముక్కున వేలేసుకునేలా చేస్తోంది.రాయబారి పెర్డ్యూ వ్యాఖ్యలతో బహిర్గతం: చైనాలో అమెరికా రాయబారిగా వ్యవహరిస్తున్న డేవిడ్ పెర్డ్యూ ఇటీవల 'ఫాక్స్ న్యూస్'తో మాట్లాడుతూ ఈ వాస్తవాలను బయటపెట్టారు. తైవాన్‌కు అమెరికా చేస్తున్న ఆయుధ విక్రయాలను ట్రంప్ సమర్థించుకుంటూ---ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలకు రక్షణ సామగ్రిని అమ్ముతున్నట్లే తైవాన్‌కూ ఇస్తున్నామని జిన్‌పింగ్‌తో స్పష్టం చేశారు. అదే సమయంలో, 'అవసరమైతే మీరూ కొన్ని ఆయుధాలు కొనాలనుకుంటున్నారా?' అని నేరుగా జిన్‌పింగ్‌ను ట్రంప్ ప్రశ్నించినట్లు పెర్డ్యూ వెల్లడించారు.చట్టం ఏం చెబుతోంది?: దౌత్య నిబంధనల ప్రకారం 1989 తియానన్మెన్ చౌక్ ఘటన తర్వాత చైనాకు రక్షణ రంగ ఎగుమతులపై అమెరికా కఠిన ఆంక్షలు విధించింది. దీనిపై యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ హుటాహుటిన వివరణ ఇస్తూ, చైనాకు ఆయుధాలు విక్రయించే ఆలోచనగానీ, ప్రణాళికగానీ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది.వ్యూహాత్మక అస్త్రమా?: మరోవైపు, తైవాన్‌కు చేరాల్సిన దాదాపు 14 బిలియన్ డాలర్ల ఆయుధ ప్యాకేజీని ట్రంప్ నిలిపివేయడంపై కాంగ్రెస్ సభ్యుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

దీనిని చైనాతో చర్చల్లో ఒక 'బలమైన బేరసారాల అస్త్రం'గా ట్రంప్ మలుచుకుంటున్నారన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. తమ రక్షణ వ్యవస్థను సొంతంగానే పటిష్ఠం చేసుకుంటామని బీజింగ్ పేర్కొన్నప్పటికీ, ట్రంప్ విసిరిన ఈ తాజా పాచిక అగ్రరాజ్యాల మధ్య పెను దౌత్య ప్రకంపనలు సృష్టిస్తోంది.

# ఈ సారి వస్తే మీ సెల్‌ఫోన్‌తో ఆ పోలీసోడి ఫొటో కొట్టండి..

**రైతులతో కేటీఆర్**



బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోతున్న బహదూర్‌పల్లి రైతులతో తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..ఇయ్యాళ్ల కూడా పోలీసోళ్లు వద్దు.. మీ ఫొటోలు తీసుకుంటం. అవన్నీ తీసుకుపోయి ఏం చేస్తరో మరి నాకు తెల్వదు. ఫొటోలు తీసుకుంటమంటే కూడా ధైర్యంగా ఇక్కడికి వచ్చిన్రు. మీ అందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాన న్నారు.పోలీస్ స్టేషన్‌లో ఫొటోలు పెట్టాలంటే ఎవరివి పెట్టాలే. రౌడీ షీటర్లు, లంగలు, దొంగలు, మాట ఇచ్చి మోసం చేసినోళ్లవి పెట్టాలే. తులం బంగారం ఇచ్చి మోసం చేస్తే ఏం చేయాలే పోలీస్ స్టేషన్‌లో ఫొటో పెట్టాలే. ఆడవాళ్లందరికీ నెలకు రూ.2500 ఇస్తా అని చెప్పి మోసం చేస్తే ఆ ఫొటోలు పెట్టాలి. అత్తలకు రూ.4 వేలు, కోడళ్లకు రూ.2500 ఇస్తా అని లంగమాటలు చెప్పి ఓట్లేయించుకుంటే వాళ్ల ఫొటోలు పెట్టాలి. రైతులకు రూ.15 వేలు ఇస్తా అని కథలు చెప్పి మరి మోసం చేసి ఓట్లేయించుకుంటే వాళ్ల ఫొటోలు పెట్టాలే. ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ పట్టాలిస్తం.. పట్టాలొస్తయని అని చెప్పిండా.. లేదా..? అని అడిగారు. ఎస్టీ, ఎస్సీలు, బీసీలకు అసైన్డ్ భూములకు పట్టాలొస్తయి. ఇదివరకు ఇందిరమ్మ ఇచ్చింది.. ఇప్పుడు మళ్లిస్తం.. పట్టాలియ్యాల్సినోడు మోసం చేస్తే ఆయన ఫొటో పెట్టాల్నా.. మన ఫొటో పెట్టాల్నా పోలీస్ స్టేషన్‌లో అని అడిగారు.ఒకటి కాదు రెండు కాదు 420 హామీలు, 420 మాటలు చెప్పి గెలిచి గద్దెనెక్కి ఇవాళ గద్దలెక్క ప్రవర్తిస్తున్నోడిది పెట్టాల్నా.. మనది పెట్టాల్నా ఫొటోలు.. వాళ్లవే పెట్టాలే.. కాబట్టి పోలీసోళ్లు ఫొటో తీసుకుంటే సబితమ్మ చెప్పినట్టు ఈ సారి వస్తే మీ చేతులో ఉన్న సెల్‌ఫోన్‌తో ఆ పోలీసోడి ఫొటో కొట్టండి. అన్నా గుర్తు పెట్టుకుంటం. మా కేసీఆర్ సార్ వస్తుండు.. మీ ఫొటో చూపెడ్తమని చెప్పండి.. అని కేటీఆర్ హితవు పలికారు.

# ప్రజావాణికి నిరాదరణ..

## ఒక్క దరఖాస్తు రాకపోవడం గమనార్హం!



కౌటాల/కాగజ్ నగర్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండ లంలో నిర్వహించే 'ప్రజా వాణి' కార్యక్రమానికి ప్రజల నుండి ఆదరణ కరువైంది. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 10 ప్రభుత్వ శాఖల అధికారులు హాజరైనప్పటికీ, ప్రజల నుండి ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం గమనార్హం.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఒకే చోట పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. అయితే, మండలంలో ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో ప్రజావాణిపై కనీస అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని స్థానికులు మండిపడుతున్నారు.ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం అనేది మండలంలో సమస్యలు లేకపోవడం వల్ల కాదని, అధికారుల వైఖరి పట్ల ప్రజల్లో ఏర్పడిన నమ్మకరాహిత్యమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్..

**తాత్కాలిక స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ**




న్యూఢిల్లీ: యూపీఐ లావాదేవీలు రూ.2 వేలు దాటితే, ఎండీఆర్ వసూల్ చేయనున్నట్లు కేంద్రం పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ కేంద్రంతో పాటు ఆర్బీఐ, ఎన్పీసీఐలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కమర్షియల్ యూఐపీ లావాదేవీలపై ఛార్జీలు వసూల్ చేయడాన్ని పిల్‌లో ప్రశ్నించారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనతో కూడిన ధర్మాసనం ఇవాళ రిట్ పిటీషన్‌ను స్వీకరించింది. అడ్వకేట్ అంజన్ దత్తా ఆ పిటీషన్ వేశారు.సెప్టెంబర్ 14, 15 తేదీల్లో కేంద్ర ఆర్థిక శాఖ ఇచ్చిన గెజిటెడ్ నోటిఫికేషన్లను సవాల్ చేస్తూ కోర్టులో పిల్ దాఖలు చేశారు. అయితే నాలుగు వారాల్లోగా ఎండీఆర్ పన్నుపై వివరణ ఇవ్వాలని కేంద్రంతో పాటు ఇతరులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. చట్టపరంగా ఇది చిన్న సమస్య అని, కానీ సాంకేతికంగా పెద్ద సమస్యగా ఉందని కోర్టు చెప్పింది. ఎండీఆర్ వసూల్ చేయాలనుకోవడం పన్నా లేక ఫీజా అని కోర్టు అడిగింది. ఒకవేళ ఫీజు కాకుంటే ఆదేశాలు ఎందుకని ప్రశ్నించింది.వ్యాపారిపై ఎండీఆర్‌ను వసూల్ చేయాలనుకుంటున్న కేంద్రం ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించింది. 2 వేల ట్రాన్స్‌ఫర్ దాటితే, అక్టోబర్ 15 నుంచి ఎండీఆర్ ఛార్జీలు వసూల్ చేయనున్నారు.

# స్థానికతకు సమగ్ర తీర్పు

**తెలంగాణ 'నాలుగేళ్ల' నిబంధనకే సుప్రీంకోర్టు సుస్పష్ట ముద్ర**



వైద్య విద్య ప్రవేశాల్లో స్థానికత వివాదానికి తెరదించుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం మరో సారి స్పష్టమైన వైఖరిని చాటింది. రాష్ట్రపతి ఉత్తర్వులకు లోబడే స్థానిక రిజర్వేషన్లు అమలవుతాయని కుండబద్దలు కొట్టింది. ఎంబీబీఎస్ అర్హత పరీక్ష (నీట్)కు ముందు వరుసగా నాలుగేళ్లపాటు స్వరాష్ట్రంలోనే విద్యాభ్యాసం పూర్తి చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిబంధనను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థించింది.పిటిషన్‌ను తోసిపుచ్చిన ధర్మాసనం : ఈ నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన ఏకపక్షంగా ఉందంటూ జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ పి.ఎస్. నరసింహ ధర్మాసనం కొట్టివేసింది. గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం వెలువరించిన తీర్పును సమర్థిస్తూ, స్థానికత నిర్ధారణలో రాష్ట్రపతి ఉత్తర్వులే శిరోధార్యమని స్పష్టం చేసింది.కేసు నేపథ్యం -- ప్రభుత్వ వాదనలు : తెలంగాణ ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో ప్రకారం, స్థానిక కోటా కింద ఎంబీబీఎస్ సీటు దక్కాలంటే 'నీట్' రాయడానికి పూర్వం వరుసగా నాలుగేళ్లు తెలంగాణలోనే చదివి ఉండాలి. హైకోర్టులో ఇందుకు భిన్నమైన ఆదేశాలు రావడంతో సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది.విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, ఒక్కో ఎంబీబీఎస్ విద్యార్థిపై రాష్ట్ర ఖజానా నుంచి సుమారు రూ.కోటి ప్రజాధనం వెచ్చిస్తున్నామని గుర్తుచేశారు. ఆ ప్రయోజనం స్థానికంగా పుట్టిపెరిగి, ఇక్కడే చదివిన పేద, మధ్యతరగతి విద్యార్థులకే చెందాలన్న సమున్నత లక్ష్యంతోనే ఈ నిబంధన తెచ్చినట్లు నివేదించారు. ప్రభుత్వం సమర్పించిన రాజ్యాంగబద్ధ ఆధారాలను ఆమోదించిన ధర్మాసనం, వివాదానికి శాశ్వత పరిష్కారాన్ని చూపుతూ జీవోను సమర్థించింది. దీంతో రాష్ట్ర వైద్య విద్యార్థుల స్థానికతా వివాదానికి తెరపడింది.

# సర్' రగడతో సమరశంఖం

**సీఈసీ రాజీనామాకు ఖర్గే పట్టు.. కాంగ్రెస్‌పై నడ్డా నిప్పులు**



దేశ ప్రజాస్వామ్య సౌధానికి రక్షణ కవచంలా నిలవాల్సిన ఎన్నికల సంఘం విశ్వసనీయత ఇప్పుడు నిప్పుల కొలిమిలో చిక్కుకుందా? ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చుట్టూ ముసురుకున్న వివాదం జాతీయ రాజకీయాల్లో పెనుదుమారానికి దారితీసింది. నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగబద్ధ వ్యవస్థే పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందంటూ విపక్షాలు గళమెత్తగా, ఓటమి భయంతోనే బురదజల్లుతున్నారంటూ పాలకపక్షం ఎదురుదాడికి దిగింది. అసలు స్వతంత్ర ప్రతిపత్తి గల కేంద్ర ఎన్నికల సంఘంపై ఇంతటి అగ్గి రాజేసిన ఆ 'సర్' వివాదం వెనుక దాగిన మర్మమేమిటి? ఢిల్లీ పీఠాన్ని కుదిపేస్తున్న ఈ పోరు ప్రజాస్వామ్యాన్ని ఏ మలుపు తిప్పనుంది?సీఈసీ వైఖరిపై ఖర్గే ఆగ్రహం: ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కారాలు మిరియాలు నూరారు. సీఈసీ నిష్పాక్షికతను గాలికొదిలేసి అధికార పార్టీ సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నారని, భాజపా కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కొంచెమైనా నైతికత ఉంటే జ్ఞానేశ్ కుమార్ వెంటనే పదవికి రాజీనామా చేయాలని, తదనంతరం ఆయనపై చట్టపరమైన విచారణ జరగాలని నినదించారు. 'సర్' అనేది ఒక్క రాజకీయ పక్షానికో పరిమితమైనది కాదని, దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య మనుగడతో ముడిపడి ఉన్న జీవన్మరణ సమస్య అని స్పష్టం చేశారు. భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేసేందుకు అత్యవసరంగా మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.ప్రజలను తప్పుదోవ పట్టించడమే విపక్షాల పని: నడ్డా: మరోవైపు కాంగ్రెస్ ఆరోపణలను బీజేపీ జాతీయాధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్రంగా ఖండించారు. అబద్ధాన్ని వందసార్లు వల్లెవేసినంత మాత్రాన అది నిజమైపోదని ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధ వ్యవస్థలను అభాసుపాలు చేసి, ప్రజల్లో గందరగోళం సృష్టించడమే విపక్షాల 'టూల్‌కిట్' అజెండా అని ధ్వజమెత్తారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్
- అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి
- ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 337 అర్జీలు స్వీకరణ



పుట్టపర్తి, సెప్టెంబర్ 28:
ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 337 అర్జీలు రాగా, వాటిపై తగు చర్యలు తీసుకుని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ ఎండార్స్ చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,ఎస్‌డిసి విజయ కుమారి తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యకు తక్షణ పరిష్కారం.. రైతన్న ముఖంలో చిరునవ్వు

- రీ-సర్వేలో ప్రభుత్వ భూమిగా మారిన ల్యాండ్‌ను తిరిగి రైతు పేరు పైకి మార్చిన జిల్లా జాయింట్ కలెక్టర్
- పిజిఆర్ఎస్ లో జాయింట్ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు



నల్లమాడ, సెప్టెంబర్,28:
నల్లమాడ మండలం గోపేపల్లి గ్రామానికి చెందిన రైతు మాసే నాగేశ్వర మరియు వారి నలుగురు అన్నదమ్ములకు న్యాయం చేకూరుస్తూ, వారి పేర్లను తిరిగి రెవెన్యూ రికార్డులు (అడంగల్) నందు చేర్చాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. రీ-సర్వే కార్యక్రమంలో దొర్లిన సాంకేతిక పొరపాట్ల వల్ల ప్రభుత్వ భూమిగా నమోదైన తమ భూమిని తిరిగి రికార్డుల్లో చేర్చి న్యాయం చేసినందుకు గాను శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులకు రైతు మాసే నాగేశ్వర వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసిన రైతులు జాయింట్ కలెక్టర్‌ను నేరుగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. గోపేపల్లి గ్రామ పొలం సర్వే నెంబరు 246 నందు ఉన్న భూమికి సంబంధించి 2014వ సంవత్సరంలో అసైన్‌మెంట్ కమిటీ ద్వారా అర్హత మేరకు మాసే నాగేశ్వర మరియు వారి అన్నదమ్ములకు డి-పట్టాలు మంజూరయ్యాయి. నాటి నుండి వారు సదరు భూమిని సాగు చేసుకుంటున్నారు. అయితే, ఇటీవల నిర్వహించిన రీ-సర్వే కార్యక్రమంలో సాంకేతిక పొరపాట్ల వల్ల వీరి పేర్లను తొలగించి, ఆ భూమిని ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో నమోదు చేశారు.అడంగల్‌లో పేరు నమోదు.. అధికారుల నివేదిక ఆధారంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని, రీ-సర్వే రికార్డులను సరిచేసి, సదరు సర్వే నెంబరు 246 లోని భూమిని అడంగల్ నందు తిరిగి మాసే నాగేశ్వర మరియు వారి అన్నదమ్ముల పేరిట నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూమి రీ-సర్వేలో చేయిదాటిపోయిందన్న ఆందోళనలో ఉన్న తమకు, అర్జీ ఇచ్చిన స్వల్ప వ్యవధిలోనే స్పందించి న్యాయం చేసినందుకు గాను రైతు మాసే నాగేశ్వర మరియు వారి కుటుంబ సభ్యులు జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి, రెవెన్యూ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.

## 76 గంటల డప్పు మోతకు తరలి రండి

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు: జయరాం



భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు దాదాపు 30 రోజులు పాటు దేశ వ్యాప్తంగా చేస్తున్నటువంటి వివిధ సేవా కార్యక్రమాలలో భాగంగా తిరుపతి నగరంలో దాదాపు 76 గంటల పాటు డప్పు కళాకారుల చేత డప్పు మోత మోగించే కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 7 ,8 ,9 తేదీలలో జరిగే ఈ యొక్క కార్యక్రమానికి కన్వీనర్ జయరాం కదిరి నియోజకవర్గం నల్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ యోగివేమన స్వామి దేవాలయం నందు మండలంలో ఉన్నటువంటి డబ్బు కళాకారులను అందరినీ ఒకచోటకు ఏకం చేసి అక్కడ జరగబోయే కార్యక్రమాల గురించి డప్పు కళాకారులకు క్లుప్తంగా వివరించి వాటికి గల సన్నాహక సమావేశం నిర్వహించటం జరిగింది.

## పుట్టపర్తిని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుదాం..

- మున్సిపాలిటీలో రూ.182 కోట్లతో పలు అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేక కృషితో పుట్టపర్తి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం.
- పుట్టపర్తి బిల్డర్లు తో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి సెప్టెంబర్ 28:-
పుట్టపర్తి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బిల్డర్లతో పుట్టపర్తి సాయి ఆరామంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో బిల్డర్లు, రియల్ ఎస్టేట్ రంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బిల్డర్లకు ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృషితో పుట్టపర్తి మున్సిపాలిటీలో సుమారు రూ.182 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులతో పాటు పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. పుట్టపర్తిని అంతర్జాతీయ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడంతో పాటు పట్టణంలో ఆధునిక మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం బిల్డర్లు, వ్యాపారవేత్తలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే పట్టణ అభివృద్ధికి మరింత వేగం వస్తుందని, బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయంతో ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి అభివృద్ధిలో బిల్డర్లు కూడా భాగస్వాములు కావాలని, నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన నిర్మాణాలు చేపట్టి పట్టణ ప్రగతికి సహకరించాలని ఆయన కోరారు.ద

## విశిష్ట పోలీసు సేవలకు రిటైర్డ్ మాజీ డీ ఎస్ పి రామకాంత్‌కు స్వర్ణ నంది పురస్కారం.



ధర్మవరం, సెప్టెంబర్ 28.-పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించిన రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శశమ రామకాంత్‌కు 2026 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక "స్వర్ణ నంది అవార్డు" లభించింది.పోలీస్ సేవల్లో ఆయన అందించిన అసాధారణ సేవలు, కర్తవ్యనిష్ఠ, గ్యాలంట్రీ (వీరత్వం), మానవతా దృక్పథంతో చేసిన సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో జరిగిన మెగా ఈవెంట్‌లో ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు.రిటైర్డ్ మాజీ డీ ఎస్ పిగా రామకాంత్ అందించిన సేవలను గుర్తించి, పోలీసు సేవల్లో ఆయన చేసిన కృషికి గౌరవంగా ఈ పురస్కారం అందజేయడం పట్ల పలువురు పోలీసు అధికారులు, సహచరులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.
స్వర్ణ నంది అవార్డు అందుకోవడం ద్వారా పోలీసు సేవల్లో ఆయన చేసిన కృషికి మరోసారి గుర్తింపు లభించింది.

## శ్రీ గణేష్ ఉత్సవ సమితి సమావేశం

-పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు





హిందూపురం, సెప్టెంబర్ 28 :-
శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని వాసవి ధర్మస్థల రోడ్డులోని వాసవి కళ్యాణ మండపంలో శ్రీ గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి గోరంట్ల రమణ, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు డా:వివేక్ కుళ్లాయప్ప, అనంతపురం జిల్లా కార్యదర్శి విశ్వేశ్వర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఈ ఏడాది నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో ఎదురైన లోటుపాట్లు, అధికారుల సహకారం, వారి నిర్వాహకులపై ప్రవర్తించిన తీరు, ఉత్సవాల నిర్వహణలో ఎదురైన సమస్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ సమితి తీసుకునే నిర్ణయాలను పాటిస్తూ, ఉత్సవాలను మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని, భక్తి మార్గంలో అంగటితంగా హిందూ సమాజం ఉత్సవాలను నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా హిందూపురం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వై.టి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. అలాగే గణేష్ ఉత్సవాల్లో ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన చారు కీర్తి, త్యాగరాజ్ నగర్‌లోని శ్రీ విశ్వసేన వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో డీజేకు బదులుగా డ్రమ్స్‌తో ఊరేగింపును నిర్వహించి, విగ్రహం త్వరగా ప్రధాన మార్గానికి చేరేలా కృషి చేసి, అదే విధంగా ఉత్సవ కమిటీ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించిన జర్నలిస్ట్ ప్రదీప్ లను రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గణేష్ ప్రతిమ, శాలువాతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో హిందూపురం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిమ్మకాయల రాము, బంగారు చంద్ర, టి కె బాబు, రమేష్ రెడ్డి, జె పి కే రాము, రామాంజనేయులు వివిధ వినాయక మండపాల నిర్వాహకులు, తదితర పెద్దలు పాల్గొన్నారు.

## కదిరి తహాశీల్దారు గారికి విఆర్ఏ ల సమ్మె నోటీసు...




రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో విఆర్ఏలు సహాయ నిరాకరణ ఉద్యమం చేస్తున్నారని అందులో భాగంగా మంగళవారం (నేటి) నుంచి కదిరి లో ప్రతి వీఆర్ఏ ఈ ఉద్యమంలో పాల్గొంటున్నామని కదిరి తహాశీల్దారు రెడ్డి శేఖర్ కి సమ్మె నోటీసు అందించారు
విఆర్ఏ డిమాండ్లు
1.గ్రామ రెవెన్యూ సహాయకులకు పేస్కేలు తెలంగాణ మాదిరి ఇవ్వవలెను. 2.అర్హత ఉన్న గ్రామ రెవిన్యూ సహాయకులకు విఆర్ఓ ప్రమోషన్లు కల్పించవలెను.
3.విఆర్ఏ లకు అటెండర్ ఒ వాచ్మాన్ ప్రమోషన్లు ఇవ్వాలి.
4.ప్రమోషన్ కోటాను 30%నుండి 70% కు పెంచాలి.
5.నామినల్ వీఆర్ఏ లుగా పనిచేస్తున్న వారికి రెగ్యులర్ గ్రామ రెవెన్యూ సహాయకులుగా నియమించాలి. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని న్యాయమైన కోరికలను పై అధికారులకు మరియు ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల కదిరి మండలం అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, చంద్రశేఖర్ , కృష్ణమ్మ, నరసింహులు, నాగభూషణం, వెంకటేష్, గంగాధర, పవన్ తదితరులు ఉన్నారు...



# జావెలిన్‌లో 'డబుల్' జోష్..

## లాంగ్ జంప్‌లో శ్రీశంకర్ వెండి వెలుగులు.. !

పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పసిడి వేటలో తడబడినా.. వెండి, కాంస్యాలతో మెరుస్తున్నారు. లాంగ్ జంప్‌లో మురళీ శ్రీశంకర్(వీబతీఖశ్రీఱ వాతీవవంష్ణుఅఝతీ) అదరగొడుతూ వెండి సాధించాడు. జావెలిన్ త్రోలో ఏకంగా రెండు పతకాలు భారత్ ఖాతాలో చేరాయి. యశ్వీర్ సింగ్ సిల్వర్, రోహిత్ యాదవ్ కాంస్యం కొల్లగొట్టగా.. బాక్సర్లు సూపర్ పంచ్‌తో మరో మూడు పతకాలు ఖరారు చేశారు. మహిళల విభాగంలో లొవ్లీనా బర్గొహైన్(75 కిలోలు), ప్రియా గంఘస్, కపిల్ పోఖారియా(90 ప్లస్ కిలోలు)లు సెమీఫైనల్‌కు దూసుకెళ్లారు. మొత్తంగా.. బాక్సింగ్‌లో ఆరు పతకాలు ఖాయమమ్మాయి.

ఐచీ నగోయ ఆతిథ్యమిస్తున్న 18వ ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ మురళీ శ్రీశంకర్ రజతం సాధించాడు. పురుషుల లాంగ్ జంప్ ఫైనల్లో గాయపడిన అతడు చివరి రెండు ప్రయత్నాల్లో దూకలేదు. మోకాలి గాయం వేధించడంతో 8.07 మీటర్లతో రెండో స్థానంలో నిలిచిన అతడు.. చివరకు వెండిని అందుకున్నాడు. ఇదే విభాగంలో భారత అథ్లెట్ దేవిడ్ సొలొమాన్ 7.70 మీటర్ల దూరం దూకి ఏడో స్థానంతో నిరాశపరిచాడు.

కాసేపటికే జావెలిన్ త్రోలో భారత అథ్లెట్లు యశ్వీర్ సింగ్, రోహిత్ యాదవ్‌లు అదరగొట్టారు. ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రా గైర్హాజరీలో పతక బాధ్యత తీసుకున్న ఈ ఇద్దరూ రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. హోరాహోరీగా సాగిన ఫైనల్లో రుమేశ్ పతిరంగ(శ్రీలంక) 88.55 మీటర్లతో పసిడి సాధించగా.. యశ్వీర్ చివరి ప్రయత్నంలో అత్యుత్తమంగా 85.72మీ, రోహిత్ 84.68మీ దూరం ఈటెను విసిరి వరసగా వెండి, కాంస్యాలు ఒడిసిపట్టారు.

**5-0తో గెలుపొంది**

కామన్వెల్త్ క్రీడల్లో తేలిపోయిన బాక్సర్ లొవ్లీనా బొర్గొహైన్ ఆసియాడ్‌లో మెరిసింది. క్వార్టర్ ఫైనల్లో దక్షిణ కొరియా బాక్సర్‌పై పంచ్‌ల వర్షం కురిపించింది. ఏకపక్ష పోరులో 5-0తో గెలుపొందిన లొవ్లీనా దర్జాగా సెమీస్‌లో అడుగుపెట్టింది. పురుషుల 90 ప్లస్ కిలోల ఫైట్‌లో కపిల్ పొఖారియా ధాటికి దక్షిణ కొరియా బాక్సర్ కిమ్ గిచాయే చేతులెత్తేశాడు.

# మహిళల ప్రీమియర్ లీగ్ రిటెన్షన్ జాబితా వచ్చేసింది..!

మహిళల ప్రీమియర్ లీగ్ ఐదో సీజన్ వేలానికి సమయం దగ్గరపడుతోంది. దాంతో, ఆనవాయితీ ప్రకారం ప్రధాన క్రికెటర్లను అట్టిపెట్టుకున్నాయి ఐదు ఫ్రాంచైజీలు. నిలకడగా రాణిస్తున్న కీలక ప్లేయర్లను రిటైన్ చేసుకొని.. అవసరం లేదనుకున్న వాళ్లను విడుదల చేశాయి. ముంబై ఇండియన్స్ గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు సోమవారం తమ రిటెన్షన్ జాబితా ప్రకటించాయి. ఊహించినట్టే స్టార్ ప్లేయర్లు తమ స్థానం పదిలం చేసుకోగా.. పేలవ ప్రదర్శన చేసిన కొందరిని వద్దు పొమ్మని వదిలేశాయి. డబ్ల్యూపీఎల్ ఐదో సీజన్ రిటెన్షన్ జాబితా వచ్చేసింది. వేలానికి సమయం ముంచుకొస్తున్న వేళ ఐదు ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకున్న క్రికెటర్ల పేర్లను వెల్లడించాయి. అక్టోబర్ 28న కొచ్చిలో వేలం జరుగనున్నందున.. గడువులోపే రిటైన్ జాబితాను ప్రకటించాయి. ఊహించినట్టుగానే భారత జట్టులోని ప్రధాన ప్లేయర్లు, విదేశీ స్టార్లకు చోటు దక్కింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన సహా 12 మందిని రిటైన్ చేసుకుంది. మాజీ ఛాంపియన్



ముంబై ఇండియన్స్ మాత్రం.. ఆరుగురు భారత క్రికెటర్లను, ఐదుగురి విదేశీయులను మాత్రమే అట్టిపెట్టుకుంది. వరసగా రెండు ఫైనల్స్‌లో ఓడిన ఢిల్లీ క్యాపిటల్స్ రిటెన్షన్ విషయంలో ఆచితూచి వ్యవహరించింది. కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్, షఫాలి వర్మ, శ్రీ చరణి, నందిని శర్మ సహా.. మరో మంది భారత స్టార్లు, నలుగురు విదేశీ స్టార్లను అట్టిపెట్టుకుంది. యూపీ వారియర్స్ ఫ్రాంచైజీ 11 మందిని రిటైన్ చేసుకోగా.. గుజరాత్ జెయింట్స్ అత్యధికంగా 14 మందిని కొనసాగించింది. వచ్చే ఏడాది జనవరి 14న డబ్ల్యూపీఎల్ ఐదో సీజన్ మొదలవ్వనుంది. ముంబై ఇండియన్స్ : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), అమన్‌జోత్ కౌర్, రహిలా ఫిరదౌస్, సజీవన సంజన, వైష్ణవి శర్మ, సంస్కృతి గుప్తా. విదేశీ ప్లేయర్లు -- షబ్నం ఇస్మాయిల్, అమేలియా కేర్, నాట్ సీవర్ బ్రంట్, నికోల కారీ, హేలీ మాథ్యూస్, గుజరాత్ జెయింట్స్ : అనుష్క శర్మ, భారతి ఫుల్‌మాలి, కనికా ఆహుజా, తనూజ కన్వర్, రాజేశ్వరి గైక్వాడ్, హ్యాపీ కుమారి, కష్వీ గౌతమ్, రేణుకా సింగ్, యస్తికా భాటియా.

# మళ్లీ పసిడి దక్కలే.. 5 వేల స్టీపుల్ చేజ్‌లోనూ పారుల్‌కు కాంస్యమే..!

ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పసిడి పతకానికి దూరమవుతున్నారు. మెరుగైన ప్రదర్శన చేస్తున్నా సరే వెండితో లేదా కాంస్యంతోనో సరిపెట్టుకుంటున్నారు. నగోయలో సీనియర్ స్ప్రింటర్ పారుల్ చౌదరీ (ఞతీబశ్రీ జష్ట్రుబనష్ట్రుతీఎ) పతక వేట కొనసాగుతోంది. మహిళల 3వేల మీటర్ల స్టీపుల్ ఛేజ్‌లో కాంస్యం సాధించిన తను.. రోజు వ్యవధిలోనే దేశానికి మరో పతకం అందించింది. సోమవారం మహిళల 5వేల మీటర్ల స్టీపుల్ ఛేజ్ ఫైనల్లో సత్తా చాటిన పారుల్ మూడో స్థానంలో నిలిచింది.

పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో పారుల్ చౌదరీ మరో పతకం కొల్లగొట్టింది. ఇప్పటికే మహిళల 3 వేల మీటర్ల స్టీపుల్ చేజ్‌లో కాంస్యంతో మెరిసిన ఈ వెటరన్ ఈసారి 5వేల మీటర్ల స్టీపుల్ ఛేజ్‌లోనూ తళుక్కుమంది. సోమవారం జరిగిన ఫైనల్లో మూడో స్థానంతో కాంస్యంను ఒడిసిపట్టింది తను. పసిడి పోరులో ఆమె 15:14.61 సెకన్లలో పరుగు పూర్తి చేసింది. అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శన కంటే 10 సెకన్లు ఆలస్యంగా పరుగెత్తింది పారుల్. గత



ఎడిషన్ ఆసియాడ్‌లో స్వర్ణ పతకం పట్టేసిన పారుల్ ఈసారి కంచుమోతతోనే సరిపెట్టుకుంది. ఈ విభాగంలో కెన్యా అథ్లెట్ విన్‌ఫ్రెడ్ యవి (ఔఱఅటతీవవ్ఖజఱ) ప్రథమ స్థానంలో నిలిచి పసిడిని ఎగరేసుకుపోయింది.

# హర్డిల్స్'లో జాతీయ రికార్డు బద్ధలు..

: ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ విద్యా రామరాజ్ అదరగొడుతోంది. మిక్స్‌డ్ రీలేలో వెండి పతకం గెలుపొందిన తను వ్యక్తిగత విభాగంలోనూ పతకంతో మెరిసింది. సోమవారం 400 మీటర్ల హర్డిల్స్ ఫైనల్లో సత్తా చాటిన విద్య కంచు మోత మోగించింది. ఇదివరకే భారత అథ్లెటిక్స్ దిగ్గజం పీటీ ఉష(ూ ఖంష్ట్రు) జాతీయ రికార్డు సమం చేసిన విద్య.. ఈసారి ఆ రికార్డును బ్రేక్ చేసింది. దాంతో.. ఒకే ఎడిషన్‌లో రెండుసార్లు పోడియం మీద మువ్వన్నెల జెండాను రెపరెపలాడించిందీ పరుగుల చిరుత.

పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ విద్యా రామరాజన్ పతకాల పంట పండిస్తోంది. ఇప్పటికే మిక్స్‌డ్ 4ఐ400 మీటర్ల రీలేలో సిల్వర్ మెడల్ సాధించిన తను ఈసారి వ్యక్తిగత విభాగంలోనూ కాంస్యం పట్టేసింది. సోమవారం జరిగిన మహిళల 400 మీటర్ల హర్డిల్స్ ఫైనల్లో




విద్య అద్భుత ప్రదర్శన చేసింది.

జాతీయ రికార్డును బద్ధలు కొడుతూ 54.57 సెకన్లలోనే విద్య లక్ష్యాన్ని చేరుకుంది. ఇదివరకూ 55.42 సెకన్లతో పీటీ ఉష రికార్డు సమం చేసిన విద్య ఈసారి 01.51 సెకన్ల కంటే తక్కువ టైమింగ్‌లోనే హర్డిల్స్‌ను దాటింది. దాంతో.. మరోమారు పోడియం మీద సగర్వంగా కాంస్య పతకాన్ని స్వీకరించింది విద్య. యూఏఈకి చెందిన మరియం కరీం పసిడి, అడెలినా జెమ్స్(కజకిస్థాన్) రజతం గెలుపొందారు.

# ప్రాచీన 'కురాష్'లో పింకీ కాంస్య గర్జన..

ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల్లో భారత బృందం తొమ్మిదోరోజూ పతకాలతో మెరిసింది. షూటింగ్ 25 మీటర్ల పిస్టల్ విభాగంలో ఇషా సింగ్ (జుంష్ట్రు ూఱఅస్త్రష్ట్ర) వెండి వెలుగులు విరజిమ్మగా.. ప్రాచీన కురాష్ ఆటలో పింకీ బల్హార(ూఱఅఓఎఎ దీఞశ్రీష్ట్రుతీఞ) కాంస్యం పట్టేసింది. ఎనిమిదేళ్ల క్రితం.. జకర్తాలో రజత పతకం గెలుపొందిన తను ఈసారి ఐచీ నొగయలో పంజా విసిరింది. ఉడుంపట్టుతో మూడో స్థానంలో నిలిచిన పింకీ కంచుమోత మోగించింది. అయితే.. డిస్కస్ త్రోలో మాత్రం సీమా పూనియాకు చుక్కెదురైంది. ఐచీ నగోయలో జరుగుతున్న 18వ ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు. పసిడి పోరులో వెనకబడినా.. వెండి,



కాంస్యం పతకాలతో పోడియం మీద మెరుస్తున్నారు. మహిళల 25 మీటర్ల పిస్టోల్ వ్యక్తిగత విభాగంలో ఇషా సింగ్ సిల్వర్ మెడల్ అందుకోగా.. పురాతనమైన కురాష్ ఆటలో పింకీ బల్హారా కాంస్యంతో గర్జించింది. మహిళల 78 కిలోల విభాగంలో అదరగొడుతూ క్వార్టర్ ఫైనల్లోగరమ్ లిమ్‌ను చిత్తు చేసిన పింకీ.. సెమీస్‌లో సుమిమ్ మో చేతిలో కంగుతిన్నది. మోకాలి గాయంతో బాధ పడుతున్న తను గొప్పగా పోరాడినప్పటికీ.. ప్రత్యర్థి మాత్రం మోకాలి మీదే అటాక్ చేసింది. దాంతో.. పింకీ ఓటమితో కాంస్యం గెలచుకుంది. 2018 జకర్తా ఆసియా క్రీడల్లో పింకీ 54 కిలోల విభాగంలో పోటీపడి రజతం ఒడిసిపట్టింది.

## భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ కారుకు ప్రమాదం..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ ధార వేణుగోపాల్‌కు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని ఆస్పత్రి వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి కంటైనర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో అదనపు కలెక్టర్ సురక్షితంగా బయటపడ్డారు. హైదరాబాద్ నుంచి కొత్తగూడెం వైపు అదనపు కలెక్టర్ వాహనం వెళ్తుండగా.. కామినేని ఫ్లైఓవర్‌పై ముందుగా వెళ్తున్న కంటైనర్ లారీ ఒక్కసారిగా కుడివైపునకు రావడంతో కారు అదుపుతప్పి వెనుక నుంచి లారీని ఢీకొట్టింది. ఢీకొన్న ధాటికి కారు ముందు భాగం దెబ్బతింది. ప్రమాద సమయంలో కారు ముందు సీటులో కూర్చున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సీటు బెల్టు ధరించి ఉండటంతో ఎలాంటి గాయాలు కాలేదు. ఆయన సురక్షితంగా బయటపడ్డారు.

సమాచారం అందుకున్న నార్కట్‌పల్లి ఎస్సై కృష్ణమూర్తి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్‌ను కొత్తగూడెం వైపు పంపించారు. రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం. లారీ, ఆటో ఢీ, నలుగురు మృతి

మంచిర్యాల : జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. లారీ , ఆటో ఢీ కొన్న ఘటనలో నలుగురు మృతి ( ఖీశీబతీ జూవతీంశీఅం ఇఱవస ) చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. నస్పూర్ మండల కేంద్రంలో ఆటో రోడ్డు దాటుతుండగా ఎదురుగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు స్పాట్‌లోనే చనిపోగా మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. తీవ్రంగా గాయపడ్డ మరో ఇద్దరిని హుటాహుటినా ఆసుపత్రికి తరలించారు. మృతులు మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి, వెంకటాపూర్‌కు చెందిన అగ్గు సౌందర్య, సోనియా , సుమలతగా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు.

ప్రమాద స్థలాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, ఏసీపి ప్రకాష్ సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలను సిపి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంపై మంత్రి గడ్డం వివేక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వీరంతా తన నియోజకవర్గానికి చెందిన వారు కావడంతో వృద్ధుల కుటుంబాలకు తక్షణసాయంగా 25 వేలు, గాయపడ్డ వరకు 10వేలు అందిస్తున్నట్లు ప్రకటించారు.

## నటి రకూల్ ప్రీత్ సింగ్ ఇంట్లో ఐటీశాఖ సోదాలు



ముంబై: బాలీవుడ్ నటి రకూల్ ప్రీత్ సింగ్‌తో పాటు ఆమె మామ, ఫిల్మ్ ప్రొడ్యూసర్ వాసు భగ్నాని, పనోరమా స్టూడియోస్‌తో పాటు మొత్తం 12 ప్రదేశాల్లో ఇవాళ ఆదాయపు పన్ను శాఖ తనిఖీలు నిర్వహిస్తున్నది. నిధుల తరలింపులో అక్రమాలు చోటుచేసుకున్న కోణంలో ముంబై ఇన్‌కం ట్యాక్స్ శాఖ ఈ సోదాలు చేపడుతున్నది. ఫిల్మ్ ప్రాజెక్టులకు ఫైనాన్సింగ్ పేరుతో విదేశాలకు నిధులు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ముంబై ఐటీశాఖకు చెందిన పలు బృందాలు.. ఇవాళ ఈ కేసులో డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ రికార్డులను పరిశీలిస్తున్నాయి. ఓవర్‌సీస్ లావాదేవీల గురించి కూడా ఐటీశాఖ ఆరా తీస్తున్నది. గత ఏడాది డిసెంబర్‌లో రకూల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ కోసం ఓ డ్రగ్ కేసులో పోలీసులు గాలింపు చేపట్టిన విషయం తెలిసిందే. 2025, డిసెంబర్ 19వ తేదీన డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం పోలీసులు ఇద్దరు వ్యాపారులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 43 గ్రాముల కొకైన్, 11.5 గ్రాములు ఎండీఎంఏను సీజ్ చేశారు. అయితే ఈ కేసులో ఆ ఇద్దరు పెడ్లర్ల నుంచి అమన్ అయిదు సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అనుమానాలు ఉన్నాయి.

## అమెరికా-చైనా కొత్త ట్రేడ్ డీల్.. పన్నులు పరస్పరం తగ్గింపు



అమెరికా, సెప్టెంబర్ 28: అమెరికా, చైనాల దేశాల మధ్య సుదీర్ఘకాలంగా సాగుతున్న వాణిజ్య చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. ఇరుదేశాలు పరస్పరం '30-ఫర్-30' ఫార్ములా పేరిట టారిఫ్ తగ్గింపు ఉత్పత్తుల జాబితాను విడుదల చేశాయి. దీని ప్రకారం దాదాపు 30 బిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ నాన్-సెన్సిటివ్ సరుకులపై సుంకాలు తగ్గించేందుకు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ అంగీకరించగా, అమెరికా కూడా చైనా ఉత్పత్తులపై సడలింపులను ప్రకటించింది. అయితే, అమెరికా నుంచి చైనా అత్యధికంగా దిగుమతి చేసుకునే సోయాబీన్స్‌ని ఈ సుంకాల మినహాయింపు జాబితా నుంచి చైనా మినహాయించింది. చైనా ప్రభుత్వ రంగ సంస్థలు కొనుగోళ్లు పెంచినప్పటికీ, ప్రైవేట్ ప్రాసెసింగ్ సంస్థలు 10శాతం అదనపు పన్నును తట్టుకోవడం కష్టమని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ధరల పరంగా బ్రెజిల్ మొదలైన ఇతర దేశాలతో పోలిస్తే అమెరికా సోయాబీన్స్ రేటు ఎక్కువగా ఉండటమే దీనికి కారణం.

చైనా ఉత్పత్తులకు అమెరికా ఇచ్చిన మినహాయింపులు

వాషింగ్టన్ విడుదల చేసిన 77 వస్తువుల జాబితాలో చైనాకు చెందిన పలు గృహోపకరణాలు ఉన్నాయి

గృహోపకరణాలు: మైక్రోవేవ్ ఓవెన్లు, కాఫీ మేకర్లు, టోస్టర్లు, ఎలక్ట్రిక్ షేవర్లు

ఇతర వస్తువులు: బాణాసంచా, బొమ్మలు, టేబుల్‌వేర్, పరుపులు/బెడ్‌షీట్లు, ప్లే స్కూల్ వస్తువులు, క్రీడా సామగ్రి

'ట్రేడ్ కౌన్సిల్' ఏర్పాటు.. భవిష్యత్ కార్యాచరణ

అదనపు ద్వైపాక్షిక మండలి: వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించడానికి ఇరుదేశాలు ఒక ప్రత్యేక'ట్రేడ్ కౌన్సిల్ ఏర్పాటుకు అంగీకరించాయి.

30 బిలియన్ డాలర్ల లక్ష్యం: ద్వైపాక్షికంగా వి30 బిలియన్ల విలువైన వ్యాపారాన్ని క్రమబద్ధీకరించి నిలకడైన ఆర్థిక సంబంధాలను కొనసాగించడమే ఈ కౌన్సిల్ మొదటి బాధ్యత.

వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు లక్ష్యాలు: సిసిపి ప్రభుత్వ రంగ సంస్థలైన ాఱఅశీస్రత్రీఖఱఅ, జూఖీజూ ఇప్పటికే 12 మిలియన్ మెట్రిక్ టన్నుల అమెరికన్ సోయాబీన్స్‌ను కొనుగోలు చేశాయి. ఇది అమెరికా ఆశిస్తున్న వార్షిక 25 మిలియన్ టన్నుల లక్ష్యంలో దాదాపు సగం.

శిఖరాగ్ర సమావేశం ఫలితాలు

వాషింగ్టన్‌లో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య జరిగిన దౌత్య భేటీ తర్వాత ఈ నిర్ణయాలు వెలువడ్డాయి. టారిఫ్ సడలింపులతో పాటు ూ× పరిజ్ఞాన భద్రత, ఇరుదేశాల మధ్య విమాన సర్వీసుల పెంపు తదితర అంశాలు ఉన్నాయి.

## పీఎం కిసాన్ 24వ విడత.. రైతులు ఈ 3 పనులు పూర్తి చేయాల్సిందే..




దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (ూవీ ఖ×ఝూచీ) 24వ విడత కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. 23వ విడతను 2026 జూన్‌లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. అప్పుడు 9.44 కోట్లకు పైగా అర్హులైన అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో సుమారు రూ.18,880 కోట్లు జమయ్యాయి. నిబంధనల ప్రకారం ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పీఎం కిసాన్ నిధులు విడుదలవుతాయి. దీంతో 24వ ఇలాంటి ప్రభుత్వానికా నేను మద్దతు ఇచ్చింది: చిరాగ్‌ఉండగా, ఈ-కేవైసీ (వఖ్జ), ఆధార్ సీడింగ్, ల్యాండ్ సీడింగ్ పూర్తి కాకపోతే తదుపరి విడత నిధులు నిలిచిపోయే అవకాశం ఉందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీంతో చాలా మంది అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. ఈ మేరకు రైతులు ముందుగానే తమ వివరాలను పరిశీలించుకోవడం మంచిది.

**ఈ-కేవైసీ ఎలా పూర్తి చేయాలి..?**

పీఎం కిసాన్ అధికారిక పోర్టల్‌లో రైతులు వఖ్జ పూర్తి చేసుకోవచ్చు. ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ఉంటే ూు ద్వారా ఉచితంగా వఖ్జ చేయవచ్చు. మొబైల్ నంబర్ ఆధార్‌తో లింక్ కాకపోతే సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ (జూజ)కు వెళ్లి బయోమెట్రిక్ ధ్రువీకరణ ద్వారా వఖ్జ పూర్తి చేసుకోవచ్చు.

బ్యాంక్ ఖాతాకు ఆధార్ సీడింగ్ తప్పనిసరి

పీఎం కిసాన్ నిధులు డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి. ఇందుకోసం కేవలం బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ చేయడం మాత్రమే సరిపోదు. ఖాతాకు చీూజ× సర్వర్‌లో ఆధార్ సీడింగ్ పూర్తై ఉండాలి. రైతులు తమ బ్యాంకు శాఖకు వెళ్లి డీబీటీ కోసం తమ ఖాతాకు ఆధార్ సీడింగ్ అయిందో లేదో తెలుసుకోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తికాని పక్షంలో ఆధార్ సీడింగ్ చేయించుకోవాలి.

**ల్యాండ్ సీడింగ్ స్టేటస్ ఇలా చెక్**

పీఎం కిసాన్ పథకం ప్రయోజనం పొందాలంటే రైతు పేరుపై సాగుకు అనువైన భూమికి సంబంధించిన చెల్లుబాటు అయ్యే ప్రభుత్వ రికార్డులు ఉండాలి. అలాంటి పత్రాలు ఉన్న అన్నదాతలు ల్యాండ్ సీడింగ్ స్టేటస్ తెలుసుకోవడానికి పీఎం కిసాన్ పోర్టల్‌లోని 'ఖఅశీష ‾శీబతీ ళ్ఖబం' విభాగానికి వెళ్లాలి. అక్కడ ల్యాండ్ సీడింగ్ ఎదురుగా ‾వం' ఉందా, 'చీశీ' ఉందా చూడాలి. చీశీ అని ఉంటే రైతులు తమ ఖతౌనీ, జమాబందీ, ఆధార్ ప్రతులతో సంబంధిత అధికారులను సంప్రదించి భూమి వివరాలను పోర్టల్‌లో అప్‌డేట్ చేయించుకోవాలి.

**పీఎం కిసాన్ స్టేటస్ ఎలా చెక్ చేయాలి..?**

రైతులు తమ ఈ-కేవైసీ, ఆధార్ సీడింగ్, ల్యాండ్ సీడింగ్ వివరాలను ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోవచ్చు.

## అమెరికాతో అంతిమ యుద్ధానికి మేం సిద్ధంగా ఉన్నాం..



ఇరాన్ శాంతి ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ తిరస్కరించడంతోపాటు బెదిరింపు ధోరణిలో వ్యాఖ్యలు చేయడంతో పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియని అనిశ్చితి నెలకొన్నది. ఈ క్రమంలో ఇరాన్ కూడా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. అమెరికాతో తాము అంతిమ యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీఅంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించారు.

అమెరికాతో యుద్ధాన్ని తిరిగి ప్రారంభించేందుకు తాము పూర్తి సిద్ధంగా ఉన్నామని, ఒకవేళ అది అంతిమ యుద్ధానికి దారితీసినా తాము ఎదుర్కొంటామని అరాగ్చీ అన్నారు. అదే సమయంలో చర్చలకూ తాము సిద్ధమేనని, ఏది జరగాలన్నది ట్రంప్ చేతిలోనే ఉందని అరాగ్చీ చెప్పారు. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచే ప్రతిపాదనలను ట్రంప్ బహిరంగంగా తిరస్కరించడంపై ఆయన స్పందించారు. ఈ అంశంపై దౌత్యమార్గాల ద్వారా తమకు ఎలాంటి కమ్యూనికేషన్ లేదని చెప్పారు.

అక్రమంగా ఫ్రీజ్ చేసిన తమ డబ్బులు, ఆస్తులు తమకు కావాలని అరాగ్చీ డిమాండ్ చేశారు. తమ చమురును తాము అమ్ముకోగలిగే పరిస్థితి ఉండాలన్నారు. ఘర్షణలు తగ్గించేలా చర్చలతో పరిష్కారాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. అలాంటప్పుడు తాము హర్మూజ్‌ను తెరిచేందుకు సుముఖంగానే ఉంటామని అరాగ్చీ పేర్కొన్నారు. అమెరికాకు చెందిన కింగ్‌ఫిష్ డ్రోన్ గూఢచర్యానికి పాల్పడుతోందని, దానిని తాము స్వాధీనం చేసుకున్నామని ఇరాన్ ప్రకటించింది.




## ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధం..

యుద్ధ పరిస్థితులను పలు విమానయాన సంస్థలు క్యాష్ చేసుకుంటున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. హైదరాబాద్ నుంచి లండన్, ఫ్రాంక్‌ఫర్ట్ వెళ్లే విమానాల టికెట్ ధరలు భారీగా పెరిగాయి. ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధం.. భారీగా పెరిగిన విమాన టికెట్ ధరలు.. ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా భారత విమానయాన రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇండియానుంచి ఇతర దేశాలకు వెళ్లే పలు విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ఈ రోజు(మంగళవారం) బెంగళూరు కెంపెగౌడ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి 42 విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు సంబంధించి 80 సర్వీసులు రద్దయ్యాయి. కోలకతా నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించి 10 విమాన సర్వీసులు రద్దయ్యాయి. రద్దయిన విమాన సర్వీసుల్లో యూఏఈ సర్వీసులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. రియల్టర్ల ప్రకటనలపై నిఘా! భరోసా కేంద్రాల ఏర్పాటులో తెలంగాణదే మొదటిస్థానం లాసెట్ దరఖాస్తు గడువు పెంపు ప్రియుడి చేతిలో బాలిక దారుణ హత్యభర్తను సుత్తితో కొట్టి చంపిన మతిస్థిమితం లేని భార్యయుద్ధ పరిస్థితులను పలు విమానయాన సంస్థలు క్యాష్ చేసుకుంటున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. హైదరాబాద్ నుంచి లండన్, ఫ్రాంక్‌ఫర్ట్ వెళ్లే విమానాల టికెట్ ధరలు భారీగా పెరిగాయి. సాధారణ ధరల కంటే రెట్టింపు అయ్యాయి. మంగళవారం హైదరాబాద్ నుంచి లండన్ వెళ్లే విమానాల టికెట్ ధరలు 65 వేల రూపాయల నుంచి 90 వేల రూపాయల వరకు ఉన్నట్లు సమాచారం.

# స్థిరంగా వెండి, బంగారం ధరలు..



అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. ఇటీవలి కాలంలో కాస్త స్థిరంగా కొనసాగిన బంగారం, వెండి ధరలు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఒక్కసారిగా పెరిగాయి.

స్థిరంగా వెండి, బంగారం ధరలు.. ఈ రోజు ఎలా ఉన్నాయంటే..అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. ఇటీవలి కాలంలో కాస్త స్థిరంగా కొనసాగిన బంగారం, వెండి ధరలు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఒక్కసారిగా పెరిగాయి. యుద్ధం కారణంగా మరింత భారీగా పెరిగే అవకాశముందని అంచనాలు వెలువడుతున్నాయి రియల్టర్ల ప్రకటనలపై నిఘా!

ఈ రోజు (మార్చి 3న) ఉదయం 6:30 గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,70,500 దగ్గర ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,290 దగ్గర ఉంది (శ్రీఅజవ స్త్రశీశ్రీం తీఖ్‌వం). ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,70,650కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,56,440కి చేరుకుంది.

మరోవైపు వెండి ధర కూడా స్థిరంగా కొనసాగుతోంది. మూడు లక్షల రూపాయల మార్క్‌ను దాటేసింది. ఈ నేపథ్యంలో ఈ రోజు పలు నగరాల్లో బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో పరిశీలిద్దాం..

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ.1,70,500, రూ.1,56,290
విజయవాడలో రూ.1,70,500, రూ.1,56,290
ఢిల్లీలో రూ.1,70,650, రూ.1,56,440
ముంబైలో రూ.1,70,500, రూ.1,56,290
వడోదరలో రూ.1,70,550, రూ.1,56,340
కోల్‌కతాలో రూ.1,70,500, రూ.1,56,290
చెన్నైలో రూ.1,70,830, రూ.1,56,590
బెంగళూరులో రూ.1,70,500, రూ.1,56,290
కేరళలో రూ.1,70,500, రూ.1,56,290
పుణెలో రూ.1,70,500, రూ.1,56,290




## మార్కెట్ మండేన్!

ముంబై: పశ్చిమాసియా యుద్ధ జ్వాలల్లో భారత్ సహా ప్రపంచ స్టాక్ మార్కెట్లు మండిపోయాయి. బీఎ?సఈలో సోమవారం ట్రేడింగ్ ఆరంభంలో 2,743.46 పాయింట్లు (3.37 శాతం) పతనమై 78,543.73 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసిన సెన్సెక్స్.. చివరికి 1,048.34 పాయింట్ల (1.29 శాతం) నష్టంతో 80,238.85 వద్ద ముగిసింది. నిఫ్టీ 25,000 కీలక మద్దతు స్థాయిని కోల్పోయింది. ప్రారంభ ట్రేడింగ్‌లో 575.15 పాయింట్లు (2.28 శాతం) పతనమై 24,600 స్థాయికి జారిన సూచీ.. ట్రేడింగ్ నిలిచేసరికి 312.95 పాయింట్ల (1.24 శాతం) నష్టంతో 24,865.70 వద్ద స్థిరపడింది. ఈక్విటీ మార్కెట్ మదుపరుల సంపదగా భావించే బీఎ?సఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ (క్యాపిటలైజేషన్) రూ.6.59 లక్షల కోట్లు తగ్గి రూ.456.90 లక్షల కోట్లకు (5 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. మరిన్ని విషయాలు.. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 27 క్షీణించాయి. యుద్ధం కారణంగా పశ్చిమాసియాకు విమాన సర్వీసులను భారీగా రద్దు చేయాల్సి రావడంతో ఇండిగో షేరు 6.25 శాతం నష్టంతో సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది.

## జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ ఆహారాలను రోజూ తీసుకోవాల్సిందే..!



తాజా పండ్లు, కూరగాయలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చన్న సంగతి అందరికీ తెలిసిందే. కానీ తాజా పండ్లు, కూరగాయలు పొట్టలో మైక్రోబయోమ్ పై, శరీరం మొత్తం మెటబాలిక్ ఆరోగ్యంపై ఎలా ప్రభావాన్ని చూపుతాయో చాలా మందికి తెలియదు. శరీరంలో ఇతర అవయవాలపై ఏవిధంగా శ్రద్ధ చూపిస్తామో జీర్ణవ్యవస్థ ఆరోగ్యంపై కూడా అదేవిధంగా శ్రద్ధ చూపించడం చాలా అవసరం. జీర్ణవ్యవస్థను రెండవ మెదడు అని కూడా పిలుస్తూ ఉంటారు. జీర్ణక్రియకు, రోగనిరోధక శక్తికి, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి జీర్ణవ్యవస్థ ఆరోగ్యం చాలా ముఖ్యం. జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మొత్తం శరీర శ్రేయస్సును పెంపొందిస్తుంది. చాలా మంది తీసుకునే ఆహారం జీర్ణవ్యవస్థ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. సరైన ఆహారం పొట్టలో మంచి బ్యాక్టీరియా శాతాన్ని మెరుగుపరుస్తుంది. ఫైబర్, ప్రీబయోటిక్, ప్రోబయోటిక్ ఎక్కువగా ఉన్న పదార్థాలను తీసుకోవడం వల్ల పొట్టలో మంచి బ్యాక్టీరియా పెరిగి మెటబాలిక్ ఆరోగ్యం మెరుగుపడుతుంది. పొట్ట ఆరోగ్యాన్ని, పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచే అనేక రకాల పండ్లు, కూరగాయలు అనేకం అందుబాటులో ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల పొట్ట ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం మెరుగుపడుతుంది. పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కొన్ని రకాల పండ్లు, కూరగాయల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆపిల్, అరటి పండు..

ఆపిల్ లో పెక్టిన్ అనే ఫైబర్ ఉంటుంది. ఇది ఒక ప్రీబయోటిక్ ఫైబర్. పొట్టలో మంచి బ్యాక్టీరియాకు ఇది ఆహారంగా పని చేస్తుంది. ఆపిల్స్ ను తీసుకోవడం వల్ల పొట్టలో బ్యాక్టీరియా సమతుల్యంగా ఉంటుంది. జీర్ణక్రియ పెరుగుతుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అరటి పండ్లను తీసుకోవడం ద్వారా కూడా పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. వీటిల్లో రెసిస్టెంట్ స్టార్చ్ పుష్కలంగా ఉంటుంది. ఇది ప్రీబయోటిక్ గా పని చేస్తుంది. పేగులో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించడంలో ఇది దోహదపడుతుంది. అరటిపండ్లను తీసుకోవడం వల్ల పేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. మలబద్ధకం సమస్య నుండి సులభంగా బయటపడవచ్చు. సున్నితమైన పొట్ట ఉన్న వారు అరటిపండ్లు తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, యాసిడ్ రిఫ్లెక్స్ వంటి సమస్యలు తగ్గుతాయి.

## రక్తపోటు ఉన్నవారు ఏయే ఆహారాలను తీసుకోవాలి.. వేటిని మానేయాలి..?

మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది రక్తపోటు బారిన పడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా యువత ఈ సమస్య బారిన ఎక్కువగా పడుతున్నారు. ఒక్కసారి రక్తపోటు సంబంధిత మాత్రలు వాడడం మొదలు పెడితే వాటిని జీవితాంతం వాడాల్సిందే. అలాగే రక్తపోటు గుండె జబ్బులు, స్ట్రోక్ లు వచ్చే అవకాశాలను పెంచుతుంది. కనుక రక్తపోటును అదుపులో ఉంచుకోవడంతో పాటు ఈ సమస్య బారిన పడకుండా ఎవరిని వారు కాపాడుకోవాలి. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లల్లో కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల రక్తపోటును సులభంగా తిప్పికొట్టవచ్చు. అలాగే ఈ మార్పులు రక్తపోటు బారిన పడకుండా కాపాడడంలో కూడా ఎంతో సహాయపడతాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి జీవనశైలిలో చేసుకోదగిన మార్పుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### పొటాషియం ఉండే ఆహారాలు..

ప్రతిరోజూ వ్యాయామం చేయాలి. రోజూ 30 నుండి 40 నిమిషాల పాటు వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటు స్థాయిలు అదుపులో ఉండాలంటే శరీర బరువు అదుపులో ఉండడం కూడా చాలా ముఖ్యం. కనుక క్రాష్ డైట్స్ వంటి వాటితో కాకుండా ఆరోగ్యంగా బరువు తగ్గేలా చూసుకోవాలి. అలాగే చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోవడం మానేయడం ద్వారా కూడా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. కార్బొహైడ్రేట్స్ ఎక్కువగా ఉన్న ఆహారాలను కూడా తీసుకోవడం తగ్గించాలి. దీని వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటుతో బాధపడే వారు అరటిపండ్లు, చేపలు, పాలు, చిలగడదుంపలు వంటి పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇటువంటి ఆహారాలు రక్తపోటును తగ్గించడంలో ఎంతో సహాయపడతాయి. అయితే మూత్రపిండాల వ్యాధులతో బాధపడే వారు మాత్రం పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

### గ్రీన్ టీ, సెలెరీ జ్యూస్..

అలాగే ఉప్పును తీసుకోవడం తగ్గించాలి. ఉప్పును తక్కువగా తీసుకోవడం వల్ల కొందరిలో రక్తపోటు అదుపులో ఉంటుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటును పెంచుతాయి. కనుక వీటికి కూడా దూరంగా ఉండడం మంచిది. ధూమపానం కారణంగా కూడా రక్తపోటు పెరుగుతుంది. ధూమపానాన్ని మానేయడం వల్ల హృదయనాళ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తద్వారా రక్తపోటు



స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తపోటుకు కారణాల్లో ఒత్తిడి కూడా ఒకటి. కనుక ఒత్తిడి దరి చేరకుండా చూసుకోవాలి. యోగా, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. అలాగే డార్క్ చాక్లెట్ కూడా రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్ లో 60 శాతం కోకో ఉండేలా చూసుకోవాలి. గ్రీన్ టీ, సెలెరీ జ్యూస్ వంటివి కూడా రక్తపోటును తగ్గించడంలో దోహదపడతాయి. అల్లం తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్న సంగతి తెలిసిందే. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించడంతో పాటు రక్తపోటును తగ్గించడంలో కూడా అల్లం సహాయపడుతుంది.

## థైరాయిడ్ చిక్కులకు.. రోబోటిక్ పరిష్కారం

ఒకప్పుడు ఓపెన్ సర్జరీ కోసం రోగి శరీరంపై పెద్ద పరిమాణంలో కోత పెట్టాల్సి వచ్చేది. అందువల్ల రక్తస్రావం అధికంగా జరిగేది. శరీరంపై పెద్ద గాయం చేయాల్సి వచ్చేది. అంతర అవయవాల్లోనూ గాయం అయ్యేది. ఈ విధానంలో నొప్పి కూడా ఎక్కువే. గాటు పెట్టిన చోట కుట్లు వేసి మూసివేయాల్సి ఉంటుంది. ఆ కుట్లు ఆరడానికి కొంత కాలం పట్టేది. రోగి కోలుకునేదాక దవాఖానలో ఉండాల్సి వచ్చేది. సర్జరీ కోసం చేసిన గాయం కొందరిలో ఇన్‌ఫెక్షన్‌కు దారితీసేది. ఇది కూడా ప్రమాదకరమైనదే. రోగం నయమైనా గాయం మానడానికి కొంతకాలం పట్టేది. సుదీర్ఘమైన విధానం కావడం వల్ల రోగి కోలుకోవడానికి చాలాకాలం పడుతుంది.

వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందడం వల్ల శస్త్రచికిత్సా పద్ధతుల్లోనూ పెను మార్పులు వచ్చాయి. ఓపెన్ సర్జరీకి ప్రత్యామ్నాయంగా ల్యాపరోస్కోపిక్ సర్జరీ వచ్చింది. ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో శరీరంపై పెద్ద పరిమాణంలో కోత పెట్టాల్సిన అవసరం తప్పింది. చిన్న రంధ్రాలు



చేసి, వాటి ద్వారా శరీరంలోపల రోగం బారినపడిన అవయవానికి సర్జరీ చేస్తారు. ఈ ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో ఓపెన్ సర్జరీలో చేసినట్టుగా చేతివేళ్లతో సులభంగా సర్జరీ చేయలేరు. ల్యాపరోస్కోపి పరికరాలకు చేతివేళ్లకు ఉన్న సౌలభ్యం ఉండదు. కాబట్టి అన్ని రకాల శస్త్రచికిత్సలను ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో చేయడం సాధ్యం కావట్లేదు. ఇరుకుగా, సున్నితమైన అవయవాలు, శరీర భాగాల్లో (గొంతు, ఛాతీలోపల, ఊపిరితిత్తులు, గుండె పక్కన) సమస్య ఉంటే ల్యాపరోస్కోపిక్ సర్జరీ చేయడం కష్టం. కాబట్టి ఆ అవయవాలకు సులభంగా చికిత్స చేయడానికి రోబోటిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చింది.



# దుల్కర్ సల్మాన్ పేరుతో ఫేక్ ఖాతా..

ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ పేరుతో కొనసాగుతున్న నకిలీ ఎక్స్ ఖాతా వ్యవహారం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఏబిసబశ్రీుబవతీ అనే పేరుతో ఉన్న ఈ ఖాతా తన అధికారిక ఖాతా కాదని దుల్కర్ సల్మాన్ స్పష్టం చేసిన కొద్ది గంటల్లోనే.. ఆ ఖాతా నిర్వాహకుడు క్షమాపణలు చెప్పడం ఆసక్తికరంగా మారింది. తన పేరుతో కొనసాగుతున్న ఈ ఖాతా వల్ల తనతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందని దుల్కర్ సల్మాన్ తెలిపారు. ఈ ఖాతా తనను అనుకరిస్తూ సినిమాలు, ఇతర నటీనటులకు సంబంధించిన పోస్టులు చేస్తోందని, దీంతో ఆ వ్యాఖ్యలు నిజంగానే తనవే అని కొందరు భావించే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు అనవసరమైన గందరగోళానికి, ప్రతికూలతకు దారితీస్తాయని తెలిపారు.దుల్కర్ నుంచి స్పష్టత వచ్చిన తర్వాత సదరు ఖాతా నిర్వాహకుడు క్షమాపణలు కోరుతూ ఒక నోట్‌ను పంచుకున్నాడు. ఈ ఖాతాను మొదట్లో సరదాగా, అభిమానుల అకౌంట్‌గా సృష్టించానని చెప్పాడు. కొన్ని సందర్భాల్లో దుల్కర్ సల్మాన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్టులు, శీర్షికలను కూడా ఈ ఖాతాలో పంచుకున్నానని, దాంతో మరింత గందరగోళం ఏర్పడి ఉండొచ్చని అంగీకరించాడు. దుల్కర్ సల్మాన్‌తో పాటు ఆయన కుటుంబం, స్నేహితులు, తన ఖాతా ద్వారా తప్పుగా మోసగించబడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నట్లు ఖాతా నిర్వాహకుడు పేర్కొన్నాడు. అయితే ఈ క్షమాపణలపై కూడా కొందరు సోషల్ మీడియా వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దుల్కర్ ఈ ఖాతా గురించి బహిరంగంగా స్పందించిన తర్వాతే క్షమాపణ చెప్పడం ఎందుకని కొందరు ప్రశ్నించారు.మరికొందరు అకౌంట్ పేరును మార్చడం లేదా పూర్తిగా నిలిపివేయడం మంచిదని సూచించారు. ఇంకొందరు మాత్రం దుల్కర్ పేరును ఉపయోగించి ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారనే ఆరోపణలు చేశారు. ఇదిలా ఉంటే, దుల్కర్ సల్మాన్ ఇటీవల నహాస్ హిదయత్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఐమ్ గేమ్' చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆయన తెలుగు రొమాంటిక్ డ్రామా 'ఆకాశంలో ఒక తార'లో నటిస్తున్నారు. పవన్ సాదినేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కొత్త నటి సాత్విక వీరావల్లి కథానాయికగా నటిస్తోంది. రానుంది. అలాగే కొత్త దర్శకుడు రవి నెలకుడితి తెరకెక్కిస్తున్న 'శ్రీ శ్రీ' చిత్రంలోనూ దుల్కర్ సల్మాన్ నటిస్తున్నారు.

# ఓటీటీలోకి కార్తీ 'సర్దార్ 2'..

## మూడు వారాల్లోనే డిజిటల్ ఎంట్రీ!



తమిళ హీరో కార్తీ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్ 2' ఇప్పుడు ఓటీటీలో సందడి చేసేందుకు సిద్ధమైంది. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా.. కార్తీ కెరీర్‌లో విజయవంతమైన చిత్రాల్లో ఒకటైన 'సర్దార్'కు కొనసాగింపుగా రూపొందింది. భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చిన ఈ సీక్వెల్ మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. తమిళంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ సినిమాకు మిశ్రమ స్పందనే లభించింది. ఇప్పుడు థియేట్రికల్ రన్ ముగించుకుని డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో 'సర్దార్ 2' అక్టోబర్ 1 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ముఖ్యంగా ఈ సినిమా థియేటర్లలో సెప్టెంబర్ 10న విడుదల కాగా.. కేవలం మూడు వారాల్లోనే ఓటీటీలోకి వస్తుండటం గమనార్హం.

అంతేకాదు.. ఓటీటీ విడుదలను కేవలం తమిళానికి మాత్రమే పరిమితం చేయకుండా పలు భాషల్లో అందుబాటులోకి తీసుకురానున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రేక్షకులు ఈ సినిమాను వీక్షించవచ్చు. థియేటర్లలో మిస్ అయిన వారికి, మరోసారి సినిమాను చూడాలనుకునే కార్తీ అభిమానులకు ఇది మంచి అవకాశం కానుంది. 'సర్దార్ 2'లో కార్తీ మరోసారి విభిన్నమైన పాత్రల్లో కనిపించారు. ఈ సినిమాలో ఆయన తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేశారు. రా ఏజెంట్ చంద్రబోస్ అలియాస్ సర్దార్ పాత్రలో ఒక వైపు కనిపిస్తే.. మరోవైపు ఇన్‌స్పెక్టర్ విజయ్ ప్రకాష్‌గా నటించారు. ఈ రెండు పాత్రల మధ్య ఉండే వ్యత్యాసం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ కథానాయికలుగా నటించగా.. ఎస్.జే. సూర్య ప్రతినాయకుడి పాత్రలో కనిపించారు. స్పై యాక్షన్ అంశాలతో పాటు భారీ యాక్షన్ సన్నివేశాలతో సినిమాను తెరకెక్కించారు. ప్రిన్స్ పిక్చర్స్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఎస్. లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సక్సేనా ఈ చిత్రాన్ని నిర్మించారు. సామ్ సీఎస్ సంగీతం అందించగా.. జార్జ్ సి. విలియమ్స్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. విజయ్ వేలుకుట్టి ఎడిటింగ్ చేశారు. తెలుగులో ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ విడుదల చేసింది. థియేటర్లలో ఆశించిన స్థాయిలో ఫలితం అందుకోలేకపోయిన 'సర్దార్ 2'.. ఓటీటీలో మాత్రం ఎలాంటి స్పందనను అందుకుంటుందో చూడాలి. ముఖ్యంగా బహుభాషల్లో స్ట్రీమింగ్ కావడంతో డిజిటల్ ప్రేక్షకుల్లో సినిమాపై మరోసారి ఆసక్తి ఏర్పడే అవకాశం ఉంది.

# ఆకలి ముందు అన్నీ ఓడిపోతాయి రా..



టాలీవుడ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తోన్న మూవీ 'స్లమ్‌డాగ్ -- 33 టెంపుల్ రోడ్' ఒక్క వాన పడితే కాకుల్లా చెట్ల కింద దాక్కునే జీవితాలు మావి అలాంటి మా బతుకులతో ఆడితే నేనెందుకు వదులుతా అంటూ ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ నెట్టింట హైప్ పెంచేస్తోంది.

తాజాగా ఈ మూవీ నుంచి జరీనా వహాబ్ గ్లింప్స్‌ను షేర్ చేసింది పూరీ టీం. నాంపల్లి స్టేషన్‌కు వెళ్లి ట్రైన్ కింద తలపెట్టి చచ్చిపోదామనుకున్నాను. కానీ ధైర్యం సరిపోలేదు. ఈ ఆకలి ముందు అన్నీ ఓడిపోతాయి రా.. సిగ్గు, లజ్జా, మానం, మర్యాద అన్నీ మంటకలిసిపోతాయి. కానీ బేటా ఆకలితో ప్రాణాలు తోడేస్తుంటే నాకు తెలియకుండానే నా చేతులు అడుక్కోవడం మొదలుపెట్టాయి.. అంటూ జరీనా వహాబ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. పూరీ మార్క్ డైలాగ్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తాజా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రానికి రమీ సంగీతం అందిస్తున్నాడు. ఛార్మి కౌర్ సమర్పకురాలిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్, జె.బి. మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, జె.బి. నారాయణరావు కొండ్రోళ్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీ విజయ్ సేతుపతికి జోడీగా సంయుక్తా మీనన్ నటిస్తుండగా.. టబు, దునియా విజయ్, బ్రహ్మాజీ, వి.టి.వి. గణేష్, విష్ణు రెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్‌లో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'రణబాలి' నెవర్ ఫర్ గెట్ ది ట్రూత్..




విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ 'రణబాలి'. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ నుంచి ఇంట్రెస్టింగ్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. 'రణబాలి' నెవర్ ఫర్ గెట్ ది ట్రూత్ పేరుతో 4 ఎపిసోడ్స్ డాక్యుమెంటరీ సిరీస్ తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. యూట్యూబ్ లో ఈ నెల 28వ తేదీన ఫస్ట్ ఎపిసోడ్ 'ది ఫెమైన్ వి ఫర్ గాట్' స్ట్రీమింగ్ కు రానుంది. ఈ నెల 30న సెకండ్ ఎపిసోడ్ 'ది హిస్టరీ వి ఫర్ గాట్', అక్టోబర్ 2న మూడో ఎపిసోడ్ 'ది మెన్ వి ఫర్ గాట్' స్ట్రీమింగ్ కు రాబోతున్నాయి. నాలుగో ఎపిసోడ్ 'ది లాస్ట్ లోడ్' స్ట్రీమింగ్ డేట్ ను త్వరలో ప్రకటించనున్నారు. చరిత్రకు రెండు పార్శ్వాలు ఉన్నాయి. ఒకటి మనకు చెప్పింది, మరొకటి ఎవరికీ తెలియకుండా సమాధి చేయబడింది. మనకు తెలియకుండా చరిత్రలో కనుమరుగు చేసిన ఆ నిజాలను చెప్పబోతోంది 4 ఎపిసోడ్ల రణబాలి ట్రూత్ సిరీస్. రణబాలి ప్రపంచం నుంచి ఎక్స్ క్లూజివ్ బిహైండ్ ది సీన్స్ కంటెంట్ తో ఈ డాక్యుమెంటరీ సిరీస్ రాబోతోంది.

# పండుగ వేళ డీజే శబ్దాలపై అల్లు శిరీష్ ఫిర్యాదు..

## సోషల్ మీడియాలో మాత్రం భిన్నాభిప్రాయాలు



పండుగలు, వేడుకల సమయంలో శబ్ద కాలుష్యంపై చర్చ జరగడం కొత్తేమీ కాదు. ముఖ్యంగా డీజేలు, లౌడ్‌స్పీకర్ల వినియోగం, రాత్రివేళల్లో భారీ శబ్దాలపై ప్రతి ఏడాది సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుంటాయి. తాజాగా టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ చేసిన ఓ ఫిర్యాదు కూడా ఇదే అంశంపై చర్చకు దారితీసింది. పండుగ సందర్భంగా రాత్రివేళల్లో అధిక శబ్దంతో లౌడ్‌స్పీకర్లు వినిపిస్తున్నాయని ఆయన హైదరాబాద్ పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. అల్లు శిరీష్ షేక్‌పేట్‌లోని అపర్ణ వన్‌లో నివసిస్తున్నట్లు తన సోషల్మ మీడియా పోస్టులో పేర్కొన్నారు. తన నివాసానికి సమీపంలోని వినోభా నగర్ హనుమాన్ దేవాలయం వద్ద కొంతకాలంగా అనుమతించిన పరిమితికి మించి లౌడ్‌స్పీకర్లలో భారీ శబ్దంతో పాటలు వినిపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా రాత్రి 2 నుంచి 3 గంటల వరకు కూడా శబ్దం కొనసాగుతోందని తెలిపారు.ఈ విషయంపై ఇప్పటికే ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు అల్లు శిరీష్ వెల్లడించారు. వినాయక నిమజ్జనం నేపథ్యంలో సెప్టెంబర్ 25 వరకు సహకరించాలని పోలీసులు కోరారని, అయితే పండుగ ముగిసిన తర్వాత కూడా భారీ శబ్దాలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. తమ నివాస సముదాయంలోని వృద్ధులు, చిన్నారులు, ఉద్యోగులు ఈ శబ్దాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలోనూ పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని చెబుతూ.. తగిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ పోలీసులను కోరారు.అల్లు శిరీష్ ఫిర్యాదుపై హైదరాబాద్ పోలీసులు కూడా స్పందించారు. ఈ సమస్యను ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పోస్టుకు రిప్లయ్ ఇచ్చారు. దీంతో ఈ వ్యవహారం సోషల్ మీడియాలో మరింత చర్చకు వచ్చింది.అయితే అల్లు శిరీష్ చేసిన ఫిర్యాదుపై నెటిజన్ల నుంచి భిన్నమైన స్పందనలు కనిపిస్తున్నాయి. శబ్ద కాలుష్యం కారణంగా వృద్ధులు, చిన్నారులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నప్పుడు సమస్యను పోలీసుల దృష్టికి తీసుకెళ్లడం సరైనదేనని కొందరు ఆయనకు మద్దతు ఇస్తున్నారు. మరోవైపు పండుగ వేడుకల సమయంలో కొంతకాలం శబ్దాలు ఉంటాయని, వాటిని పెద్ద సమస్యగా చూడాల్సిన అవసరం లేదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఇక కొందరు నెటిజన్లు మరో అంశాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. పండుగల సమయంలోనే కొందరు ప్రముఖులు ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు.



# బిజీ బిజీ.. మలుపు తిరిగిన ప్రీతి ముకుందన్ కెరీర్

సినిమా రంగంలో ఎవరి కెరీర్ ఎప్పుడు ఎలా మలుపు తిరుగుతుందో ఎవరూ చెప్పలేరు. కెరీర్ మలుపు కోసం ఎంతగానో ఎదురు చూస్తూ వచ్చిన అందాల భామ ప్రీతి ముకుందన్ ఇప్పుడు ఒక్కసారిగా బిజీ తారగా మారిపోయింది. తెలుగు, తమిళ సినీరంగాలలో ఆమెను వెతుక్కుంటూ అవకాశాలు వస్తుండటం విశేషం. ముఖ్యంగా తమిళ సినీరంగంలో ఆమెకు ఆఫర్ల మీద ఆఫర్లు వస్తున్నాయి. తెలుగులో ఆమె నటించిన 'ఓం భీమ్ భుష్', భారీ చిత్రం 'కన్నప్ప' అనుకున్నంతగా ఆడకపోవడం ఆమెను నిరాశకు గురిచేసింది. మరోవైపు తన మాతృ భాషకు చెందిన కోలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తూ వచ్చిన ఆమెకు తమిళంలో రూపొందిన 'బ్లాస్ట్' చిత్రం భారీ విజయం సాధించి, ఆమె కెరీర్ ని మలుపు తిప్పింది. దాంతో ఇప్పుడు ఆమెకు అవకాశాలు వరుస పెట్టాయి.